

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం, 01 ఆగస్టు 2025

పేజీలు 17




అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గంలోనీ విద్యావ్యవస్థలో నెలకొన్న అక్రమాలు, డొల్లతనాన్ని "మేజర్ న్యూస్" నేటి దినపత్రిక సూర్య వరస కథనాలను ఈ విధంగా జూన్ 19న విద్యా వ్యవస్థలో ప్రైవేట్ కార్పొరేట్ దోపిడీ, జూన్ 26న 'విద్యా నిబంధనలు తూచ్' ప్రైవేటుకు వేళాయె, జూన్ 24న 'చదువుల కళ వెలవెల' అంటూ వరుస కథనాలను ప్రచురించింది.

# తర్జన భర్జన!

విద్యా వ్యవస్థలో అక్రమాలను వెలుగులోకి తెచ్చిన 'మేజర్ న్యూస్'

చర్యలకు అధికారుల మీనమేషాలు

వరుస కథనాల ఆధారంగా దృష్టి సారిస్తున్న సోషల్ మీడియా



**శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్:**

ఈ కథనాల్లో స్పష్టంగా విద్యా అర్హత లేని ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని, విద్య వ్యవస్థ నిబంధనలకు విరుద్ధంగా ఆ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఆ ప్రాంగణంలోనే పాఠ్యపుస్తకాలు, విద్యార్థుల యూనిఫామ్ ను అధిక ధరలకు విక్రయించడం, పేద విద్యార్థులతో అధిక ఫీజులు రకరకాలు పేర్లతో దోపిడీకి పాల్పడడం లాంటివి స్పష్టంగా ఉన్నతంగా జిల్లా విద్యాధికారులకు తెలిసేలా ప్రచురించాము. అయితే విద్యా వ్యవస్థలోని కొందరు అధికారులకు, ఆ ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన యూనియన్ నాయకులతో ఉన్న లోపాయి కారీ ఒప్పందాల కారణంగా వాటిపై కనీస చర్యలు కూడా తీసుకోకపోవడం గమనార్హం. అయితే ఇదిలా ఉంటే "మేజర్ న్యూస్" ప్రచురించిన వరుస కథనాలపై సోషల్ మీడియా, కొన్ని యూట్యూబ్ ఛానల్లో దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

మిగతా 2లో



# పుట్టపర్తిలో భాజపా శోభాయాత్ర..

## జిల్లా స్థాయి సమావేశం అంగరంగ వైభవంగా...

- శోభాయాత్రలో పార్టీ క్రమశిక్షణ, ఐక్యతకు ప్రదర్శన
- పివిఎన్ మాధవ్ జీవిత ప్రయాణం - కార్యకర్తల ఆధారిత నాయకత్వానికి ప్రతీక.
- ప్రధాని మోదీ రికార్డు స్థాయి పదవీకాలం.. ప్రజల నమ్మకానికి నిదర్శనం
- ధర్మవరం మహిళా కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు
- మంత్రి సత్య కుమార్ యాదవ్...

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :**

భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో గురువారం శోభా యాత్ర విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం అద్భుతమైన ప్రజాభా గస్వామ్యం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్య క్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన తో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, ఆదోని శాసన సభ్యులు పార్థసారథి,

మిగతా 3లో

# స్కై మార్వెల్



# రూ. 100 కోట్ల భారీ మోసం

లుక్ యాప్ పేరిట లక్షకు 10 లక్షలు.

నిండా ముంచిన స్కై మార్వెల్ లో వేల సంఖ్యలో బాధితులు 100 కోట్ల భారీ మోసం.

## నిండా ముంచిన స్కై మార్వెల్ లో వేల సంఖ్యలో బాధితులు రూ.100 కోట్ల భారీ మోసం.

- ప్రకటనలతో నిండా ముంచిన లుక్కు యాప్, వందల కోట్ల రూపాయల, నష్టాన్ని మర్చిపోకముందే అనంతలో.. స్కై మార్వెల్ పేరిట భారీ కుంభకోణం.
- అనంతపురం జిల్లా వ్యాప్తంగా రూ.100 కోట్లు లూటీ.
- ధర్మవరంలో భారీ స్థాయిలో బాధితులు.
- అనంతపురం కమలానగర్, కోర్టు రోడ్డులో భారీ సంఖ్యలో బాధితులు.

స్కై మార్వెల్ క్రిప్టో కరెన్సీ. అనంతపురం జిల్లా ప్రజలనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్ని నిండా ముంచింది. ఒక్క అనంతపురం జిల్లాలోనే ఎక్కువ బాధితులు ఉన్నారు. ధర్మవరంలో ఒక్కొక్క వ్యక్తి ,సుమారు పది లక్షల రూపాయలు చెల్లించినట్లు సమాచారం.

02

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్**







## వాల్మీకి విగ్రహావిష్కరణలో కాలవ భరత్



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండలం గురువారం పులకుంట గ్రామంలో వాల్మీకి బోయల ఆరాధ దైవం మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించా.కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించి ఆదికవి మహర్షి వాల్మీకి విగ్రహావిష్కరణ చేపట్టారు. ముఖ్య అతిథిగా రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రభుత్వ విప్పు తనయుడు కాలవ భరత్ హాజరయ్యారు. ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ వేటగాడిగా ఉన్న వాల్మీకి రామాయణాన్ని రచించిన మహర్షిగా ప్రజల మనసులో శిరస్థాయిగా ఆవిష్కరించే అవకాశం రావడం తమ అదృష్టం అన్నారు . మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వడిబియ్యం సమర్పించారు కుటుంబ వ్యవస్థ నైతిక విలువలు వాల్మీకి రామాయణం నుంచి నేర్చుకోవాలని కాలవ భరత్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న బేలోడు టిడిపి యువ నాయకుడు సంజీవ మాట్లాడుతూ రామాయణం రచించిన మానవజాతి దిశా నిర్దేశించి చేసిన మహానయుడు వాల్మీకి మహర్షి అని పేర్కొన్నారు .వాల్మీకి బోయలు ఐకమత్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, బేలోడు యువ నాయకుడు సంజీవ, మండల కన్వీనర్ గిరి మల్లప్ప ,వీరాపురం సర్పంచ్ నాగరాజు, పై దొడ్డి రాజు, కెపి దొడ్డి నాగరాజు, చెన్నప్ప, పలువురు టిడిపి వాల్మీకి సంఘం నేతలు గ్రామం వాల్మీకి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రాములు సేవలు వెలకట్టలేనివి

### వైద్యాధికారి డాక్టర్ తేజస్వి



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని మండల వైద్య అధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి పేర్కొన్నారు. వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పదవి విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం గురువారం వైద్యాధికారి డాక్టర్ తేజస్వి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఎం పి హెచ్ ఈ ఓ శ్రీరాములు గత 33ఏళ్లు వృత్తిగా భావించి ప్రజల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. తనకు వృత్తి అంటే ఎంతో అభిమానం అని ఇలాంటి వృత్తి లో రాణించడం శ్రీరాములు చేసుకున్న అదృష్టమన్నారు. తమ వృత్తిలో రాణిస్తూ వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధికి కృషి చేశారన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీరాములు ఎంపీహెచ్ఈఓ గా 33 సంవత్సరాలుగా వైద్య ఆరోగ్యశాఖలో అంకితభావంతో సేవలందించి పలువురి మన్ననలు పొందిన వీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉద్యోగరీత్యా ఎంపిహెచ్ఈఓ అసోసియేషన్ ఉరవకొండ తాలూకా అధ్యక్షులు, జిల్లా ఉత్తమ సేవా అవార్డు గ్రహీత, ఎంపిహెచ్ఈఓ గా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి పదవీ విరమణ చేస్తున్న శ్రీరాములు సతీమణి ఏఎన్ఎం భ్రమరాంబ దంపతులను వైద్యాధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి, ఎంఈఓ ఎర్రి స్వామి, చాబాల సర్పంచ్ జగదీశ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత బెంజిమెన్, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, శాలువా పూలమాల మరియు బహుమతితో ఘనంగా సత్కరించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు బాలనాగిరెడ్డి, శివారెడ్డి, ఎం.ఎల్.హెచ్.పీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## బెలుగుప్ప ట్రైనీ ఎస్ఐగా జి.మహేష్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో ట్రైన్ ఎస్సైగా జి మహేష్ బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు జిల్లాకు చెందిన జి మహేష్ 2024 - 25 బ్యాచ్ కి చెందిన ట్రైన్ ఎస్సైగా ఐదు నెలల పాటు బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో శిక్షణ పొందనున్నారు. కొత్తగా వచ్చిన ట్రైన్ ఎస్సై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే విధానం, ప్రజలతో వ్యవహరించే తీరు, కేసులు నమోదు, దర్యాప్తు తదితర అంశాలపై శిక్షణ తీసుకునేందుకు బెలుగుప్ప పోలీస్ స్టేషన్ కు వచ్చినట్లు ఎస్సై శివ తెలిపారు.

## స్కై మార్వెల్

▸▸ మొదటి పేజీ తరువాయి

అనంతపురం నగరంలో సుమారు 10 కోట్ల మేర బాధితులు ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కై మార్వెల్ కరెన్సీలో పెట్టుబడులు పెట్టి పూర్తిస్థాయిలో నష్టపోయినట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా ఈజీ మార్గాన్ని ఎంచుకుంటున్న ఆశావాహులు క్రిప్టో కరెన్సీ బాట పట్టి తెలియని వాటిలో తల దూర్చి లక్షలాది రూపాయలు, కోట్ల రూపాయలు నష్టపోతున్నారు. నష్టపోయిన తర్వాత లబోదిబోమంటున్నారు. బయటకు చెప్పుకోలేక చేసిన అప్పుల కట్టలేక లోలోపలే కుమిలిపోతున్నారు. పోలీస్ అధికారులు అవేర్నెస్ ప్రోగ్రాములు చేస్తున్నప్పటికీ, పూర్తిస్థాయిలో ప్రజలు అవగాహన రాహిత్యంతో కోట్ల రూపాయలు పోగొట్టుకుంటున్నారు.
అనంతపురం నగరంలో కమలా నగర్ లో భారీ స్థాయిలో స్కై మార్వెల్ లో పెట్టుబడులు పెట్టినట్టు సమాచారం. ధర్మవరంలో బడా వ్యాపారులు కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం. అనంతపురం జిల్లాకు తొలుత విశాఖపట్నం నుంచి కొంతమంది ఏజెంట్లు వచ్చి చైన్ లింక్ సిస్టం ద్వారా మరొకరిని చేర్పిస్తే మీకు భారీ స్థాయిలో కాయిన్లు వస్తాయని, లక్ష రూపాయల పెట్టుబడి పెడితే నెలకు అదనంగా లక్ష రూపాయలు వస్తుందని, అంతేకాకుండా వారం, వారం, లక్షకు పదివేల రూపాయలు వస్తుందని నమ్మబలికారు .కొన్ని నెలలు అనుకున్నట్టుగానే వారానికి లక్ష రూపాయలు వస్తూ ఉండడం, ఆశావహులకు పెట్టుబడిదారులకు ఆశ పుట్టడంతో, దురాశ దుఃఖానికిచ్చేటుగా మారింది. స్కై మార్వెల్ నిండా ముంచింది.
అనంతపురంలో రిటైర్డ్ ఉద్యోగులు నెల నెల దాచుకున్న డబ్బుతో ఉద్యోగులు తమ కష్టార్జితాన్ని తీసుకువెళ్లి ,పది లక్షలు పెట్టుబడి పెడితే పదిలక్షలు అభినంద వస్తుందని నమ్మి నిండా మునిగిపోయారు పోలీస్ అధికారులు అవేర్నెస్ ప్రోగ్రాములు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు వేయించి ఊరూరా డిజిటల్ ప్రచారాలు చేస్తున్నప్పటికీ ప్రజలు మాత్రం క్రిప్టో కరెన్సీ బాటలో మునిగిపోయారు. పూర్తిస్థాయిలో నష్టపోయి ఇవాళ తీసే స్థాయికి తమ సంసారాలను రోడ్డుమీదికి, తెచ్చుకునే,. పరిస్థితికి బాధితులు తెచ్చుకున్నారు.

## తర్జన భర్జన!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆ ప్రైవేట్ పాఠశాలల్లో బాగోతాన్ని కూడా వీడియోలు రూపంలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టారని సమాచారం. అయితే ఎవరైతే సోషల్ మీడియా యూట్యూబ్‌లో పెట్టారో వారిపై కేసులు నమోదు చేయించేందుకు కూడా ఆ ప్రైవేట్ యాజమాన్యాలు కొందరు పోలీసుల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది. ఏది ఏమైనా "మేజర్ న్యూస్" ప్రచురించిన వరుస కథనాలతో అటు అధికారులలోను ఇటు పాలకులలోను ఆ పాఠశాలల యూనియన్ నాయకులలోను తర్జన బర్జన మొదలైనట్లు తెలిసింది.

## యూరియా నిల్వలు పెంచాలని రైతుల ఆవేదన

### బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న రైతన్నలు



కనేకల్లు, మేజర్ న్యూస్ : రాత్రి అనక పగలనకా కష్టపడి బురద మట్టిని పిసికి ధాన్యం పండించి దేశానికి అన్నం పెట్టే రైతన్నలకు గోడు వర్ణనాతీతం వరి పైరుకు వేసే ఎరువులు యూరియా రైతులకు అందడం లేదని రోజంతా సొసైటీ బ్యాంకుల వద్ద పడికాపులు కాచిన నాలుగు బస్తాల మాత్రమే ఇస్తున్నారని మారంపల్లి కి చెందిన రైతు రుద్రన్న ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వం యూరియాపై రైతులకు ఇస్తున్న సబ్సిడీ కారణంగా రైతులకు తగినంత మోతాదులో యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇక రైతులకు కరెంట్ కష్టాలు అయితే చెప్పనక్కర్లేదు. ఇలా కష్టాలన్నీ దాటుకొని రైతన్నలు ధాన్యం పండిస్తే మద్దతు ధర కనుమరుగవుతుంది. ధాన్యాన్ని అమ్మాలని దళారులకు ఇస్తే ఐపీ రూపంలో దగా చేస్తున్నారు. ఎటు చూసినా రైతన్నల దగా తప్పడం లేదు. ఒకరోజు కూలీకి పోతే 500 రూపాయలు ఇస్తారు. అదే చిన్న కారు రైతు నాలుగు బస్తాల కోసం బ్యాంకుల వద్ద కూలీ పనులు మానుకొని క్యూలో నిలబడితే నాలుగు బస్తాలు వస్తాయి. ప్రైవేట్ ఫర్టిలైజర్ షాపుల్లో కొందామన్న ప్రభుత్వం బయట ఎవరికి ఇవ్వడం లేదు. రైతులకు సరిపడే యూరియా సక్రమంగా అందించాలని మండల ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసుంధర అనారోగ్యంతో మృతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, పుచ్చకాలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తున్న వసుంధర అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి చెందిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ స్వగ్రామం అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం కసాపురం. మృతి చెందిన సి హెచ్ ఓ వసుంధర అనంతపురం జిల్లా విడపనకల్లు మండలం, విడపనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, అలాగే తుగ్గలి మండలం పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖలో పని చేశారు. ఇటీవల పదోన్నతిపై పుచ్చకాలమాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా పనిచేస్తూ ఉన్నారు. అయితే గత కొంతకాలం నుండి ఆమె అనారోగ్యానికి గురికావడంతో గుంతకల్ పట్టణంలోనే ఆమె స్వగృహంలో ఉన్నారు. అయితే గురువారం మృతి చెందినట్లు కుటుంభ సభ్యులు తెలిపారు. ఈమె మృతి పట్ల పలువురు వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు సంతాపం తెలిపారు.

## మత్తు వ్యసనాలకు దూరంగా ఉండండి

### మంచి భవిష్యత్తును నిర్మించుకొండి - ఏఎస్ఐ రమేష్



కుందుర్పి, మేజర్ న్యూస్ : యువత మత్తు వ్యసనాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కుందుర్పి ఏఎస్ఐ రమేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ మమత ఆధ్వర్యంలో గురువారం మత్తు వ్యసనాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఐ రమేష్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ సమాజంలో అనేక మంది చదువుకున్న విద్యార్థులతో పాటు యువత కూడా మత్తు వ్యసనాలకు బానిసై వారి జీవితాలను వారే సర్వనాశనం చేసుకుంటున్నారని, విద్యార్థులతో పాటు యువకులందరూ మత్తు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉమామహేష్, కానిస్టేబుల్ నరేష్ మహిళా పోలీసులు పుష్పలత, రూపారాని కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కుందుర్పి ఎంఈఓగా శంకరన్న



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పి మండల విద్యాశాఖ అధికారిగా శంకరన్న గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. రాయదుర్గం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న శంకరన్న కుందుర్పి మండల విద్యాశాఖ అధికారి1 పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంఈఓ 1గా పని చేస్తున్న బ్రహ్మసముద్రం ఎంఈఓ ఓబుళపతి నుండి ఆయన గురువారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్, ఎస్టియు ఉపాధ్యాయ సంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో ఎంఈఓలను పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు బొమ్మయ్య, బీసీ తిమ్మప్ప, మంజునాథ్, కృష్ణమూర్తి, రేవన్న వై రాజు మండలంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహకరించండి



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల పరిధిలోని మాల్యం మాల్యం గ్రామంలో గల అతి పురాతనమైన దేవాలయం కల్లేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దేవాదాయ శాఖ అధికారులు తోడ్పాటు అందించాలని మాల్యం గ్రామస్తులు విన్నవించారు. గురువారం స్థానిక శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయమును అనంతపురం ఎండోమెంట్ ఏఈ అధికారిని హరిత మరియు ఏవో దేవదాస్ బసవేశ్వర స్వామి దేవాలయం గోపురం ఎస్టిమేషన్ కోసం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త గాజుల విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీ కల్లేశ్వర స్వామి దేవాలయం అతి పురాతమైనది, చాలా ప్రసిద్ధి గాంచిందని తెలిపారు. ఎండోమెంట్ అధికారులు ఆలయ అభివృద్ధికి చేయూతనందించి భక్తుల మనోభావాలను గౌరవించి ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త గాజుల విజయ్ చంద్రశేఖర్ గౌడ్, శరభన గౌడ్, మహేష్ గౌడ్, కృష్ణ, శివ, బసవన్న గౌడ్, నరేంద్ర స్వామి, కరణం స్వామి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుండి మహిళలకు
# ఉచిత బస్సు ప్రయాణం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు, అక్కా చెల్లెమ్మలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. పట్టణంలోని 25వ వార్డులో గురువారం " సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి కి వెళుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు ప్రారంభించారన్నారు. అన్నదాత సుఖీభవ పేరుతో త్వరలోనే రైతుల ఖాతాలకు నగదు జమ చేయడానికి కార్యరూపం దాల్చుతోందన్నారు. ఇంట్లో ఎంతమంది స్కూల్ కు వెళ్లే పిల్లలు ఉంటే వారందరికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు అందటంతో కూటమి పాలనలో తమ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లులు భావిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ చల్లని పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా తొలివిడదిలోనే ఎన్నో హామీలు అమలు చేయడం చంద్రబాబుకు తప్ప మరో నాయకుడికి వీలుకాదన్నారు. హామీలు అమలు చేయడంతో గ్రామాల్లోను, వార్డుల్లోను ప్రజలు సంతోషంతో స్వాగతం పలకడం మాకు కూడా ఆనందంగా ఉందన్నారు. ప్రజల సంతోషమే మా సంతోషం అని చంద్రబాబు పాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్రం విరాజిల్లుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, వార్డు ఇంచార్జి ఆటో వెంకటేశులు, కౌన్సిలర్లు ప్రశాంతి, పద్మజ, మాజీ కౌన్సిలర్ సంపత్ కుమారి, బండి భారతి, వై వెంకటేశులు, దబ్బిడి మంజునాథ, గుద్దిటి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





## పుట్టపర్తిలో భాజపా శోభాయాత్ర..

» మొదటి పేజీ తరువాయి

జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, వేలాదిగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు, మహిళా బృందాలు పాల్గొన్నారు. శోభాయాత్ర -భక్తి, క్రమశిక్షణ, ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం పుట్టపర్తిలో సైమా హోటల్ నుండి ఆర్.వి.జె. ఫంక్షన్ హాల్ వరకు జరిగిన శోభాయాత్ర బీజేపీ ఆధ్యాత్మిక భావజా లానికి, సామూహిక క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచింది. ఈ ఊరే గింపును బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఉత్సాహభరితంగా జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ యాత్ర ద్వారా పార్టీ కార్య కర్తల అంకితభావం, పార్టీ పట్ల విశ్వాసం స్పష్టంగా ప్రత్యక్షమైం ది. విస్తృత స్థాయి సమావేశం,నాయకత్వానికి కార్యకర్తల మద్దతు శోభాయాత్ర అనంతరం జరిగిన జిల్లా స్థాయి కార్య కర్తల సమావేశంలో సత్య కుమార్ యాదవ్ మాట్లా డుతూ పోకాల వంశీ సందెగ్ర మాధవ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నారు. అంటే అది ఆయన కున్న నిబద్ధత, అహం భావం లేని ఆచరణ, కార్యకర్త స్థాయిలో మొదలైన విశ్వాస ప్రయాణం ఫలితమే. ఆయన ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తమ రాజకీయ జీవితం ప్రారంభించారు. అనంతరం యువ మోర్చా అధ్యక్షుడిగా పార్టీని ఉత్సాహంగా ముందుకు నడిపారు. ఇవాళ రాష్ట్ర అధ్య క్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మాధవ్ నిజమైన క్షేత్రస్థాయి నేతకు నిదర్శనం. పార్టీలో శ్రమించి ఎదగాలనే ఆశయాన్ని కలిగిన ప్రతి కార్యక ర్తకు ఆయన ప్రస్థానం ఒక ఉత్తమ ఉదాహ రణ. పార్టీలో పదవు లు వారసత్వంగా రాకపోయినా, నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడి నుంచైనా నాయకత్వం వరుస లోకి రావచ్చని ఆయన నిరూపిం చారు. ఇలాంటి నాయకుడి పట్ల కా ర్యకర్తల ప్రేమ, గౌరవం ఈ సభలో స్పష్టంగా కనిపించింది అని మంత్రి పేర్కొన్నారు. ధర్మవరం నుండి తెల్లవారుజామున నుండే కార్యక్రమానికి తరలి వచ్చిన మహిళా కార్యకర్తల క్రమశిక్షణ కు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్, ప్రధానమం త్రి మోదీ నాయకత్వం పట్ల గర్వాభిప్రాయం వ్యక్తం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పై ప్రశంసలు కురిపిస్తూ..మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ పటముపై తన గుర్తింపును మరింత బలంగా చాటింది. త్వరలో ఆయన జవహర్‌లాల్ నెహ్రూ గారిని అధిగమించి, దేశంలో అత్యధిక కాలం ప్రధానిగా సేవలందించిన నేతగా నిలవనున్నారు. ఇది ప్రతి దేశ భక్తుడికి గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షు లు జి.ఎం. శేఖర్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ న్నారాయణ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రమౌళి, బిజెపి జిల్లా ఇన్చార్జ్ బాలకృష్ణ యాదవ్, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, పార్లమెంట్ సంయోజక్ హిందూపురం రమణ మూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేశ్ రెడ్డి గారు, శ్రీ తలుపుల గంగాధర్, పిటి అంజినేయులు, జిల్లా ప్రధాన కార్య దర్శులుఅమర దేవేంద్ర, హరికృష్ణ గౌడ్, సాకే ఓబులేసు, బిజెపి సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్

**పామిడి, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్ట ణంలోని వాణి నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్లు గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభు త్వం అధికారంలోకి రాగానే పట్టణంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసు కున్నామన్నారు. అందులో భాగంగా పట్టణంలో లో ఓల్టేజీతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా దాదాపు 10 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామ న్నారు. దీంతో ప్రతి ఇంటికీ నాణ్యమైన విద్యుత్ సక్రమంగా సరఫరా అవుతుంద న్నారు. అలాగే అత్యవసరమైన కాలనీలలో సీసీరోడ్లు, డ్రైనేజీలను నిర్మించామ న్నారు. పట్టణంలో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు హమాలీ గోపాల్ భార్య లక్ష్మమ్మ రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న బాధితురాలిని పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ మధుసూదన్, టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, సంజీవకుమార్, మాలిక్, సోమనాథెడ్డి, రామాంజనేయులు, శివ, సురేష్రెడ్డి, మోహన్ కృష్ణ, దాదా, బాబా, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల ప్రజా పరిషత్,
## 17వ సాధారణ సర్వ సభ్య సమావేశం.

### కూడేరు ఎంపీడీవో కుల్లాయ స్వామి



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో 02వ తేదీ శనివారము ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ అధ్యక్షులు ఆదేశముల మేరకు కూడేరు మండల ప్రజా పరిషత్ 17 వ సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్న ట్లు కూడేరు ఎంపీడీవో కుల్లయ్య స్వామి తెలిపారు.. కావున కూడేరు మండల యం.పి.టి.సి. సభ్యులు, జడ్.పి.టి.సి. సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు మరియు సర్పంచులు అందరు సమావేశమునకు తప్పక హాజరు కావలసినదిగా కోరారు. మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు మరియు గ్రామ పంచాయతి కార్యదర్శులు అందరు తప్పనిసరిగా ఈ సమావేశ మునకు హాజరు కావలయును, రెండవ శ్రేణి అధికారులు సమావేశమునకు ఎట్టి పరిస్థితులలో పంపరాదు. ఏవైన అనివార్యకారణములు వుండి సమావేశ మునకు హాజరు కాని పక్షములో రెండు రోజులు ముందుగా అధ్యక్షులు, మండల ప్రజా పరిషత్, కూడేరు మరియు వారి శాఖాధిపతి అనుమతి తీసుకొనవలెనుఅని తెలిపారు. మండలస్థాయి అధికారులు వారి వారి శాఖలకు సంభందించిన ప్రగతి నివేదికలను 5 రోజులలో ఈ కార్యాలయమునకు సమర్పించవలెనని కోరారు. ముందస్తు అనుమతి లేకుండా సర్వ సభ్య సమావేశమునకు గైర్హాజరయిన అధికారులపై తగు చర్య నిమిత్తము సంబంధిత శాఖాధిపతులకు లేఖ వ్రాయుటయే గాక, సకలు జిల్లా కలెక్టరు గారికి మరియు ముఖ్య కార్య నిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, అనంతపురము వారికి తదుపరి చర్యల నిమిత్తం సమర్పించడము జరుగునుఅని తెలిపారు.

## అనంతపురం జిల్లా ఓల్డ్‌టౌన్‌లోని జూనియర్ కాలేజీలో
# గంజాయి, మాదకద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్యప రమైన, సామాజిక మరియు చట్టపరమైన దుష్పరిణామాలపై సమగ్రమైన అవగాహన కల్పించ బడింది. ఈ సందర్భంలో "డ్రగ్స్. ఒద్దు బ్రో" అనే నినాదంతో మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా యువతలో చైతన్యం కలిగిం చాల్సిన అవసరాన్ని అధికారులు వివరించారు. మాదకద్రవ్యాల వల్ల విద్యాభవిష్యత్తు, కుటుంబ జీవితం ప్రమాదంలో పడతాయన్న సందేశాన్ని విద్యార్థులకు అందజేశారు. అలాగే, ఈగల్ సెల్ ద్వారా అందించబడు తున్న టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 1972 గురించిన సమాచారం విద్యార్థులకు అందించబడింది. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, లేదా వినియోగానికి సంబంధించిన అనుమానాస్పద సమాచారం ఉన్న పక్షంలో వెంటనే ఈ నంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించబడింది. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మాద కద్రవ్యాల పట్ల అప్రమత్తత, చట్టపరమైన అవగాహన మరియు సామాజిక బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

## పావురాల గుట్ట కాలనీలో
# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య..

### రూరల్ ఎస్సై రాంబాబు విచారణ.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగర శివారులోని పావురాలగుట్ట కాలనీలో షేక్ షానవాజ్ (45) ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు సమాచారం రావడంతో రూరల్ ఎస్సై రాంబాబు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. బాడిని పోస్టార్టం నిమిత్తం అనంతపురం ఆస్పత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలియజేశారు.

## పాలిటెక్నిక్ తక్షణ ప్రవేశాలకు అవకాశం

### ఆగస్టు 5వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న ముష్టూర్ వద్ద ఉన్న పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్, సివిల్ ఇంజనీరింగ్ కోర్సుల్లో మిగిలిన సీట్ల భర్తీకి తక్షణమే ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె. అశ్రఫ్ అలీ, హెడ్ ఆఫ్ సెక్షన్ సులోచన తెలిపారు. తుది కౌన్సెలింగ్ ముగియడంతో మిగిలిపోయిన సీట్ల భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలతో నేరుగా సంప్రదించాలని గుర్తు చేశారు. నిర్దేశించిన రుసుముతో వ్యక్తిగతంగా విద్యార్థులు సీటు ఆశిస్తున్న పాలిటెక్నిక్ హాజరు కావాలని తెలిపారు. పూర్తి ఫీజు రూ.4700లతో పాటు కౌన్సిలింగ్ ఫీజు రూ.1100లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.350లు వెంటనే చెల్లించాలని సూచించారు. సంబంధిత వివరాలకు 9866631405 సంప్రదించాలని కోరారు.

## బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు గురువారం ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ కమిటీ చైర్మన్ తిమ్మరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సన్మాన కార్యక్రమంలో గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించిన ఈరప్ప, ఉపేంద్రలు బదిలీపై వెళ్లడంతో వారు పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి మరియు పాఠశాల మౌళిక సదుపాయాల అభివృద్ధికి అందించిన సహాయ, సహకారాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ హసీనాబీ, ఆతావుల, స్థానిక గ్రామ పెద్దలు కర్ణనపల్లి, రామాంజనేయులు, భీమప్ప, సీనియర్ ఉపాధ్యాయులు బొమ్మయ్య, తిమ్మప్ప, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని దుశ్శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.




# ప్రైవేట్ పాఠశాలలు.. విద్యార్థుల తల్లిదండ్రులకు శాపాలు

## నిబంధనలకు విరుద్ధంగా అధికంగా ఫీజులు వసూల్

- గుంతకల్లులో పాఠశాలలకు అనుమతులు కొంత... నడుపుతున్నవి కొండంత
- ప్రైవేట్ పాఠశాలలోనే బాలికల, బాలుర వసతి గృహాలు ఒకే చోటు ఏర్పాటు
- పాఠశాలలు, వసతిగృహాల్లో కనీస సౌకర్యాలు కూడా లేకుండా అధికంగా దోపిడి
- ప్రేక్షక పాత్రలో ఉంటూ దోపిడీని కళ్ళారా చూస్తూ ఉన్న విద్యాశాఖ అధికారులు

**విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దేవాలయాలుగా మారాల్సిన ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట శాపంగా మారుతున్నాయని చెప్పవచ్చు. ఎందుకంటే విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, విద్యాశాఖ నిబంధనలు కొంచెం కూడా పాటించకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో అధికంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి తెర లేపుతున్న ప్రైవేటు పాఠశాలలు గుంతకల్లులో అధికంగా ఉన్నాయని చెప్పవచ్చు.**

**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** బాలికల, బాలుర వసతి గృహాలు ఒకే చోటే : గుంతకల్లు పట్టణంలో 79 ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో కొన్నింటిలో కొన్ని మాత్రమే నిబంధనలు పాటిస్తూ ఉన్నాయి. మిగతా అన్ని నిబంధనలు పాటించకుండా దోపిడీకి తెర లేపుతున్నాయి. వాటిలో నాలుగు పాఠశాలలకు చెందిన యాజమాన్యం పాఠశాల భవనాలపైన, ప్రాంగణంలో వసతి గృహాలు ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారు. ఆ వసతి గృహాలకు ఎటువంటి కనీస సౌకర్యాలు కల్పించకుండా నడుపుతున్నారు. అంతేకాకుండా బాలికలు, బాలురు ఇద్దరికీ ఒకే చోట పైన కింద వసతి గృహాలు ఏర్పాటు చేసుకొని నడుపుతున్నారు. ఏవైనా అనుకొని సంఘటనలు జరిగితే ఎవరిది బాధ్యత. కనీసం ఆ విద్యార్థులను చూసుకోవడానికి వార్డెన్ లను కూడా ఉంచకుండా నడుపుతున్నారని అనేక విమర్శలు వస్తున్నాయి. అంతేకాకుండా వారితో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం. దాంతోపాటుగా పట్టణంలోని కొన్ని పాఠశాలలో 1 నుంచి 8 తరగతుల వరకు మాత్రమే అనుమతులు పొంది నర్సరీ ఎల్కేజీ యూకేజీ, 9, 10వ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు. అలా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించడమే కాకుండా ఒకటవ తరగతికి 22 వేల నుంచి 25 వేల వరకు చేస్తున్నారు. అంతేకాకుండా పాఠశాలల్లోనే పుస్తకాలు అమ్మటం కూడా చేస్తున్నారు. కనీసం ఒక పాఠశాలను నిర్వహించాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటానికి అర్హత గల టీచర్లను ఏర్పాటు చేసుకోవాలి కానీ అనేక పాఠశాలలో కేవలం పదవ తరగతి ఇంటర్మీడియట్ చదువుకున్న వారిని పెట్టుకుని వారికి తక్కువ జీతాలు ఇస్తూ పాఠశాలలు నడుపుతున్నారు. అనేక పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధంగా చేస్తున్నారని తెలిసినా, అర్హత గల టీచర్లు లేరని తెలిసినా, అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని తెలిసినా అనేక నిబంధనలు గాలికి వదిలేస్తున్నారని తెలిసిన విద్యాశాఖ అధికారులు మాత్రం మౌనం పాటించడంతో వివిధ అనుమానాలకు దారితీస్తున్నాయి.

### నిబంధనలు పాటించాల్సిందే అని చెబుతూనే ఉన్నాం

**మస్తాన్ రావు, మండల విద్యాశాఖ అధికారి, గుంతకల్లు**

పట్టణంలో కొన్ని పాఠశాలలకు మాత్రమే అనుమతులు లేవు వారికి విద్యాశాఖ నుంచి అనుమతులు తప్పకుండా తెచ్చుకోవాల్సిందే అని చెబుతూనే ఉన్నాము. దాంతో పాటుగా ప్రతి పాఠశాల యాజమాన్యం నిబంధనలు తప్పకుండా పాటించాల్సిందే లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

# హిందూపురం అభివృద్ధి కోసం

## ఢిల్లీలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బిజీ బిజీ





**హిందూపురంకి రింగ్ రోడ్డు, ఈఎస్ఐ హాస్పిటల్‌కు ప్రతిపాదనలు**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రులు నితీష్ గడ్కరి, మన్సుఖ్ మండవీయా.**

**ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ.**

**హిందూపురం మేజర్ న్యూస్:** ప్రముఖ సినీ నటుడు, పద్మభూషణ్,ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఢిల్లీలో హిందూపురం నియోజకవర్గం అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరుకు పలువురు కేంద్ర మంత్రులను కలుస్తూ గురువారం బిజీ బిజీగా గడిపారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హిందూపురంలో రింగ్ రోడ్డు,ఈ ఎస్ ఐ ఆసుపత్రి కి సంతకం చేసిన ప్రతిపాదనలకు కేంద్ర మంత్రులు నితీష్ గడ్కరి,మన్సుఖ్ మండవీయా తో కలిసి నిధులు మంజూరు చేయాలని కోరారు. బాలకృష్ణతోపాటు హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికే పార్థసారథి కలిశారు. హిందూపురం పట్టణంకు కర్ణాటక సరిహద్దు ఉండడంతో పారిశ్రామిక వ్యాపార పరంగా నిత్యం రద్దీగా ఉంటుంది.వాహన రాకపోకలతో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. మరోపక్క తన తండ్రి స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 ఏళ్ల క్రితం హిందూపురం మండలం తూముకుంట లో పారిశ్రామికవాడను నెలకొల్పారు. ప్రస్తుతం ఈ పారిశ్రామిక వాడలో వందకు పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. వేలాదిమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారు.పరిశ్రమల పని చేస్తున్న కార్మికులు చిన్నచిన్న ప్రమాదాలకు గురై ఆసుపత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు ప్రధాన సమస్యలకు చెక్కబెట్టే దిశగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషి చేయనున్నారు. దీంతో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కేంద్ర జాతీయ రహదారుల, రవాణా శాఖ మంత్రి అయిన నితిష్ గడ్కరీ తో కలిసి హిందూపురం కు మణిహారం లాంటి రింగ్ రోడ్డు కు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే 716 జి జాతీయ రహదారి కడప జిల్లా ముద్దనూరు నుండి పులివెందుల, కదిరి,గోరంట్ల మీదుగా హిందూపురం, కగ్గలు సమీపంలోని 554 ఈ జాతీయ రహదారికి కలపనున్నారు. ఈ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి. దీంతో అక్కడి నుంచి 28 కిలోమీటర్ల మేర రోడ్డు విస్తరిస్తూ పూలుకుంట, కొటిపి, బేవనహల్లి, సేవా మందిరం నుండి పరిగి మండలంలో 544 ఈ జాతీయ రహదారి కి కలిసే విధంగా రింగ్ రోడ్డు మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ, యువజన వ్యవహారాల, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మండవీయా ను కలిశారు. రాష్ట్రంలోనే పెద్ద పారిశ్రామిక వాడైనా హిందూపురం మండలం తూమకుంట పారిశ్రామిక వాడలో దాదాపు 120కు పైగా పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ పనిచేసే కార్మికుల ఆరోగ్యం కోసం 30 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఎక్కడ ఉన్న హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపిస్తుంటారు. ఒకవైపు సినిమాలు బిజీగా ఉన్న హిందూపురం అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో ఎప్పుడు ముందుంటారు. ఇప్పటికే హిందూపురంలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణం కోసం రూ.92.5 కోట్లు మంజూరు అయింది. అదేవిధంగా పట్టణంలో పాత పైపులైను స్థానంలో కొత్త పైపులు ఏర్పాటుకు 136 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. వీటికి సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. ఏది ఏమైనప్పటికీ రింగ్ రోడ్డు మంజూరు అయితే ట్రాఫిక్ సమస్య పూర్తిస్థాయిలో తగ్గుముకం పట్టే అవకాశాలు. ఎమ్మెల్యే కృషి పట్ల నియోజకవర్గ ప్రజలు ప్రశంసలు వ్యక్తం చేస్తున్నారు.




# ముగిసిన శిక్షణ తరగతులు

## సద్వినియోగం చేసుకోవాలని ఏపీసి శైలజ పిలుపు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులకు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నాయకత్వ లక్షణాలపై శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల లో పరిపాలనా అంశాలు, నాయకత్వ లక్షణాలు, ఇతర ముఖ్యమైన అంశాలపై ప్రభుదానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఏపీసి శైలజ తెలియజేశారు. ఈ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి హాజరైనటువంటి గుత్తి డివిజన్ డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మల్లారెడ్డి ప్రధానోపాధ్యాయులకు అవసరమైన నాయకత్వ లక్షణాలను తెలియజేస్తూ.. అనేక రికార్డులు రిజిస్టర్ లను ఎలా ఉపయోగించుకోవాలో తెలియజేశారు. కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ డిఇఓ శ్రీనివాస రావు, శిక్షకులు, ఏఎంవో పణి రాజు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కేంద్రం మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదు..

### వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం మార్పు గురించి ఎలాంటి చర్చ జరగలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం పుట్టపర్తి లోని బిజెపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ భౌగోళికంగా జిల్లా కేంద్రం ఎలా ఉండాలి, ప్రజల మనోభావాలు ఎలా ఉండాలి తదితర వాటిపై ఏర్పాటు చేసిన కమిటీలో తాను సభ్యుడుగా ఉన్నానని, ఇందుకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమావేశం జరగలేదని అసలు చర్చే జరగలేదన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి సైతం భౌగోళికంగా రాష్ట్ర మధ్యలో ఉందని, అలాగే జిల్లా కేంద్రం కూడా జిల్లా మధ్యలో ఉండాలని అందరూ భావిస్తారన్నారు. జిల్లా మార్పు గురించి ప్రభుత్వంలోని వారు ఎప్పుడు చర్చించలేదని, కేవలం సోషల్ మీడియాలో మాత్రమే ప్రచారం జరుగుతుందన్నారు.

## అందరి సహకారంతో విద్యాభివృద్ధికి కృషి చేస్తా...

### – నూతన ఎంఈఓ వెంకటాచలపతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్: తోటి సిబ్బంది, మండల వ్యాప్తంగా ఉపాధ్యాయులు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు సహాయ సహకారాలతో మండలంలో విద్యాభి వృద్ధికి, తన వంతు కృషి చేస్తానని గురువారం ఎంఈఓ 1 గా పదవీ బాధ్యతలు స్వీకరించిన వెంకటా చలపతి తెలిపారు. తనకల్లు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటాచలపతి పదోన్నతి పై గురువారం బుధ వారం లోనే మండల ఎంఈఓ 1గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, పిల్లలకు ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాలు, నాణ్యత మేరకు భోజనం అందించాలని, ప్రభు త్వం నిర్దేశిత కార్యక్రమాలు సకాలంలో పూర్తిచేసి విజయవంతం చేయడానికి సాయం అందించాలని ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను కోరారు. నూతన ఎంఈఓ ను బదిలీపై వెళ్తున్న ఎంఈఓ వేమ నారాయణ, ఉపాధ్యాయుల ఫక్రుద్దీన్, ఈశ్వరయ్య, రామకృష్ణారెడ్డి, సైపుల్ల, శ్రీధర్, నాగేంద్ర, షబ్బీర్, వెంకటేష్ నాయక్, గంగరాజు, ఎమ్మార్సీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.

## బిసల మానేపల్లిలో దేవతా మూర్తులకు ప్రాణ ప్రతిష్ఠాపన



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామంలో శ్రీ సీతా రామచంద్రుల, లక్ష్మణ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగింది. గురువారం ఉదయం 4-00 నుండి 5-00 గంటల వరకు శుభ మిథున లగ్నం పుష్కరాంశానందు ప్రాణ ప్రతిష్ఠాపన, నేత్రోన్మీలన జీవకళా న్యాసహోమం, తత్వన్యాస హోమం, అంగహోమం, మూర్తి హోమం, విమానాంగ హోమం, సుముహూర్తములో 'దేను దర్శన గోదర్శన కదిలి వృక్షఛేదన, కూష్మాండఛేదన నిరీక్షణ, యాగశా లార్చన, స్వామివారికి ఫలపంచామృతాభిషేకములు, రామతారక హోమాలు, దేవ తామూర్తుల మూల మంత్ర హోమం, ప్రతిష్ఠాపన హోమం, కళాహోమం, మూర్తి హోమం, స్వర్ణా హుతి మహాబలి, ఉదయం 10-30 మహాపూర్ణాహుతి, శుభ ముహూర్త మునందు కుంభో ద్వాసన విమాన గోపుర, స్వామివార్ల మహా కుంభాభిషేకం మహామంగళ హారతి తీర్థప్రసాద వినియో గం, వేదఆశీర్వచనం గత రెండు రోజుల ఈ కార్యక్రమం గురు వారం తో ముగిసింది. పాల్గొన్న భక్తాదులకు అన్నదాన కార్య క్రమాన్ని గ్రామస్తు లందరూ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నాగేంద్రబాబు, ఎంపీటీసీ భాగ్యలక్ష్మి, గ్రామ ప్రజలు,గ్రామ పెద్దలు,అర్చకులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఇతరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చేసిన ఎస్సైకి సన్మానం..



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఎస్సై అల్లాబకాష్ కు జిల్లా ఎస్పీ.జగదీష్, గారి చేతుల మీదుగా సన్మానం చేశారు. పూలమాల వేసి శాలు వాతో సత్కరించారు. పోలీసు శాఖలో 1984 సం. అడుగు పెట్టి కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు అల్లాబకాష్ చేసిన సేవలను ఈసందర్భంగా గుర్తు చేసుకున్నారు. నాలుగు దశాబ్దాలకు పైగా పోలీసుశాఖకు సేవలు అందించిన అల్లా బకాష్ శేషజీవితం సుఖమయంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించిన జిల్లా ఎస్పీ, ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ ఐ లు మధు, పవన్ కుమార్, రాముడు, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు గాండ్ల హరినాథ్ రిటైర్డ్ అయిన ఎస్సై అల్లాబకాష్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని సంతోషంగా గడపండి

### – ఈశ్వర్ రెడ్డి సేవలు ఎనలేనివి – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సుదీర్ఘకాలం ఫార్మసిస్టుగా విధులు నిర్వహించిన ఈశ్వర్ రెడ్డి సేవలు ఎనలేనివని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం స్పష్టం చేశారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పదవీ విరమణ చేసిన చీఫ్ ఫార్మసి ఆఫీసర్ ఈశ్వర్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా సన్మానించారు. 30 ఏళ్ల పాటు తన ఉద్యోగ బాధ్యతలను అత్యంత కీలకంగా వ్యవహరించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్న ఈయన సేవలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో ఇలాంటి ఉద్యోగుల సేవలు మరువలేనివని తెలిపారు. శేష జీవితాన్ని తన కుటుంబ సభ్యులతో ఎంతో సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆయన తోటి ఉద్యోగులకు ఎంతో ఆదర్శప్రాయుడని వారి విధుల పట్ల ఎంతో నిబద్ధతతో వ్యవహరించి తన సర్వీసును పూర్తి చేయడం గర్వకారణం అని కొనియాడారు. ఇలాంటి ఉద్యోగులు నేటి నూతన ఉద్యోగులకు ఎంతో ఆదర్శప్రాయులని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ ఉద్యోగులందరూ పదవీ విరమణ చేస్తున్నారని వారు లేని లోటును తీర్చలేనిదని స్పష్టం చేశారు. వీరు నేటి ఉద్యోగులకు తమ



అమూల్యమైన సందేశాలను అందించి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. వారి అమూల్యమైన మాటలు ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు సూచనలు చేయాలని సూచించారు. ఆయనకు ప్రత్యేకంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి తో పాటు ప్రభుత్వ మెడికల్ కళాశాల, వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన వివిధ శాఖల ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆయనకు ఘనంగా సన్మానించారు. ఆయన సుదీర్ఘకాలం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎనలేని సేవలు చేశారని ఆయనను వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనను జర్నలిస్టులు కూడా ప్రత్యేకంగా సన్మానించారు.

## కక్కలపల్లి గ్రామ పంచాయతీలో మీ సమస్య– మా బాధ్యత కార్యక్రమం



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపు రము రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ గ్రామ పంచాయతీలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకోవానికి మీ సమస్య – మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కక్కలపల్లి కాలనీ పంచాయితీ కార్యదర్శి యూ. యూ. హిదయతుల్లా,టిడిపి మండల నాయకులు చల్లా జయకృష్ణ తదితరులు స్థానిక ప్రజల నుంచి సమస్యల పై అర్జీలను స్వీకరించారు. ఎవరెవరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందలేదో వివరాలు నమోదు తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తుందని, ఎవరైనా ఫించన్లు అందకపోయినా అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తామని తెలిపారు.

## అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు పదవీ విరమణ సందర్భంగా ఘన సత్కారం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మునిసిపల్ కార్యాల యంలో వెంకటేశ్వర్లు అసిస్టెంట్ కమీషనర్ గా పనిచేస్తూ గురు వారం పదవీ విరమణ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ రమేష్ కుమార్ మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున స్థానిక మునిసిపల్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను ఎందరికో ఆదర్శమని, మిగిలిన శేష జీవితం సుఖ శాంతలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఈ దస్తగిరి, డిఈఈ వాణి, ఏఈలు జనార్దన్ శంకర్, మేనేజర్ ఆనంద్ కుమార్, ఏఏఓ శోభన్ రెడ్డి, జేఏఓ మనోహర్, టిపిఎస్ చంద్రమ్మ, ఆర్.ఓ విజయ భారతీ, శానిటరీ ఇన్స్పెక్టర్లు శంకర్, నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఆర్.ఓ. లు, సీనియర్ అసిస్టెంట్లు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో శ్రీకృష్ణ ఆలయానికి తమ వంతు సహకారం అందిస్తాం

### – మంత్రి సత్యకుమార్ యాదవ్



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి పట్టణంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పర్యటన సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పుట్టపర్తికి వచ్చారు. గురువారం ఈ సందర్భంగా పుట్టపర్తి లోని యాదవ సంఘం నాయకులు ఆయనని మర్యాదపూర్వకంగా టిడిపి కౌన్సిలర్ వెంకటరమణమ్మ ఇంటికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఆరోగ్యశాఖ మంత్రి కుమార్ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డిలను పూలమాలలు శాలువాలతో సన్మానించారు. అనంతరం సంఘం నాయకులు పుట్టపర్తి పట్టణంలో శ్రీకృష్ణ ఆలయం, గోశాల, యాదవ కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సహక రించాలని కోరారు. స్పందించిన మంత్రి శ్రీకృష్ణ ఆలయానికి తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, తమని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం నాయకులు, సాయినాథ్ యాదవ్, ఉమాపతి యాదవ్, రాజశేఖర్ యాదవ్, వెంకటేష్ యాదవ్, సాయి ప్ర సాద్ యాదవ్, రామాంజి యాదవ్, గోవిందు యాదవ్ పాల్గొన్నారు.

## స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్గా మల్లికార్జున

### శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున కు స్పెషల్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు అందిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, పూల బొకే అందజేసి కమిషనర్ కు స్వీట్ తినిపించి శు భాకాంక్షలు తెలియజేశారు. అలాగే పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, శు భాకాంక్షలు తెలియజేశారు.



## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో వివాహానికి సహాయం

అనంతపురం,మేజర్ న్యూస్ : సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తారీకు రుక్మి కళ్యాణాన్ని నిర్వహించారు.అనంతరం మొదటి వివాహంగా రాయదుర్గం చెందిన దాసు అనే యువకునికి కొన్ని నెల ల కిందట వారి తండ్రి మృతి చెం దారు. ప్రస్తుతము వారి తల్లి క్యాన్సర్ గుండె జబ్బుతో బాధప డుతూ ప్రతిక్షణం చావుకు దగ్గరగా నరకయాతన అనుభవిస్తూ తన కుమారుని వివాహం చేయాలని కోరికను తెలియపరచడంతో ఇప్పటికే వైద్యం కొరకు ఎంతో ఖర్చు పెట్టి డబ్బు కోసం ఇబ్బంది పడుతున్న వారి కుటుంబానికి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ ఉదయం తెల్లవారుజామున వివాహానికి హాజరై బంగారు,మాంగల్యం, పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం ఇతర సామాగ్రిని అందజేసి వివాహం జరిగే విధంగా సహకరించారు.



# పెనుకొండపై పరిటాల రవి ముద్ర చెరిగిపోదు

**- పరిటాల సునీత**
**-ఆయన ఎప్పటికీ గుర్తుండేలా**
**కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం**
**-మంత్రి సవితతో పాటు పరిటాల**
**అభిమానులకు కృతజ్ఞతలు**



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** పెనుగొండ నియోజకవర్గంపై మాజీ మంత్రి వర్యులు, టిడిపి నాయకులు స్వర్గీయ పరిటాల రవీంద్ర గారి ముద్ర ఎప్పటికీ చెరిగిపోదని రాప్తాడు ఎమ్మెల్యే, పరిటాల రవీంద్ర గారి సతీమణి పరిటాల సునీత అన్నారు. పెనుకొండ కేంద్రంగా పరిటాల రవీంద్ర కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు మంత్రి సవిత వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ విగ్రహ ఏర్పాటుకు సంబంధించి స్థల పరిశీలన కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు, శ్రేయోభిలాషులకు, టీడీపీ శ్రేణులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆరోజు భూస్వామ్య విధానాలు, పెత్తందారులకు వ్యతిరేకంగా పేదల పక్షాన నిలబడిన నాయకుడు, అణగారిన వర్గాలకు న్యాయం చేసేందుకు పోరాడిన పోరాటాల యోధుడు, ప్రజల మధ్య లేకు న్నా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు పరిటాల రవీంద్ర అని అన్నారు. పెనుకొండ కేంద్రంగా ఈ దౌర్జన్యాలను పరిటాల రవి ధైర్యంగా ఎదుర్కొన్నారన్నారు. ఎన్నో కుటుంబాలకు ఆయన అండగా నిలిచారన్నారు. అందుకే నేటికీ ఆయన్ని ఒక దేవుడిగా కొలుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాల్లో ఆయన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆయన భావితరాలకు కూడా గుర్తుండే విధంగా పెనుకొండలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని, ఈ సందర్భంగా మంత్రి సవితతో పాటు పరిటాల అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పరిటాల సునీత అన్నారు.

# పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే లక్ష్యం

**- రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, సభ్యులు.**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం మండల, ఇతర గ్రామాల పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే మా లక్ష్యము అని రోటరీ క్లబ్ అధ్యక్షులు నాగభూషణ, కార్యదర్శి విజయభాస్కర్, కోశాధికారి నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణములో (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) రోటరీ క్లబ్, ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిబిరం నిర్వహించనున్నారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేస్తున్నామని వారు తెలిపారు. స్థానిక సాంస్కృతిక మండలి యందు జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు దాసరి కేశమ్మ, కీర్తిశేషులు దాసరి పెద్ద వెంకటేశ్వర్లు వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు డి.వి వెంకటేశ్వర్లు, కోడలు దాసరి రమాదేవి మరియు సన్స్ ద్వారా నిర్వహించడం జరిగినుందని, అందుకు దాతలకు కృతజ్ఞతలను తెలుపుతూ, దాతలను, కంటి వైద్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ ఉచిత శిబిరం ఆగస్టు10 వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగునని, కంటికి సంబంధించిన చూపు మందగించిన వారు ఉచిత కంటి వైద్య శిబిరం నందు చికిత్స పొందాలని కోరారు, అంతేకాకుండా నేత్రదానం చేసి, అంధత్వాన్ని నివారించి, రెండు జీవితాలలో వెలుగు నింపాలని వారు పిలుపునిచ్చారు. శిబిరం క్యాంపు చైర్మన్ గా ఎస్. జయశ్రీ వ్యవహరించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ ఎస్. ప్రసన్నకుమార్, కే.రమేష్ బాబు, జి. కొండయ్య, పి. కృష్ణమూర్తి, ఎస్. వెంకటేశులు, బి. రామకృష్ణ, పి. ప్రభాకర్, ఏ. సతీష్ కుమార్, రత్న శేఖర్ రెడ్డి, శివయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటాచలం, డాక్టర్ వివేక్, బి. జయసింహ, చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలి

**-ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్.** అధికారులతో ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభోత్సవం చేపట్టడం కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, ఈ కార్యక్రమం నిర్వహణ కోసం సన్నద్ధం కావాలన్నారు. ఆగస్టు 2వ తేదీన ప్రకాశం జిల్లా దర్శిలో అన్నదాత సుఖీభవ పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ కింద 2,80,418 మంది రైతులు అర్హత కలిగి ఉండగా, అందులో ఇప్పటివరకు 2,74,210 మంది రైతుల ఈకేవైసి పూర్తి చేయడం జరగగా, 5,579 మంది ఈకేవైసి రిజెక్ట్ కావడం జరగగా, 629 మంది ఈకేవైసి పెండింగ్ ఉందని, ఈకేవైసి ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అన్నదత సుఖీభవ- పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000 ఆర్థిక సహాయం ప్రకటించిందని, ఇందులో కేంద్రం ఇచ్చే 6 వేల సాయంతో కలిపి రాష్ట్ర వాటాగా మరో 14 వేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వనుందన్నారు. ఈ పథకం కింద ఏడాదికి రైతుకు రూ.20,000 నగదును 3 విడతలుగా ప్రభుత్వం ఇవ్వనుందని, మొదటి విడతలో రాష్ట్రం వాటా రూ.5,000... కేంద్రం వాటా రూ.2,000 చొప్పున ఆగస్ట్ 2న విడుదల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల్లో అన్నదత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితా ప్రదర్శించాలని, ప్రతి రైతుకు లింక్ షేర్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పోర్టల్, "మన మిత్ర" వాట్సాప్ గవర్నెన్స్‌లోని "మీ స్థితిని తెలుసుకోండి" ఎంపిక ద్వారా రైతులు అర్హత మరియు అనర్హత కారణాలను తనిఖీ చేయవచ్చన్నారు. ఎన్పిసిఐ లింక్ ఇనాక్టివ్ ఉన్న వారు యాక్టివ్ చేసుకోవాలని, ఆధార్ ను బ్యాంకు అకౌంట్ కు జత చేసుకోవాలని, ఈ ప్రక్రియ పెండింగ్ పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు.

# రెండు ఆటోలు ఢీ - ఏడుగురు మహిళలకు గాయాలు



**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండల కేంద్రంలో గురువారం సాయంకాలం నయ్యారా పెట్రోల్ బంకు వద్ద ఆటో ప్రమాదంలో కాలువపల్లి గార్మెంట్స్ నుంచి గౌడేటికి చెందిన ఆటో పరిగి గార్మెంట్స్ నుంచి వెళుతున్న కోనాపురం ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో ఏడు మంది మహిళలు తీవ్రంగా గాయపడ్డారు. ఆటో యజమానుల బాలు ప్రసాద్ నిర్లక్ష్యంతో పేద కుటుంబాలు మరింత హాని కలిగించేలా చేస్తున్నాయి . బాధితులను హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి 108 అంబులెన్స్ లో ఎక్కించి హిందూపురం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు.

# మంచి మనసు చాటుకున్న ఎమ్మెల్యే!



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీనవర్గాల కోసం పరిటాల కుటుంబం ఎప్పుడు కృషి చేస్తూ ఉంటుంది. అందుకు నిదర్శనమే రామగిరి మండల కేంద్రంలో ప్రభుత్వ మోడల్ స్కూల్ నందు" శ్రీ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్" ద్వారా వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం .ఈ వాటర్ ప్లాంట్ ను గురువారం మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ సహాయ సహకారంతో"శ్రీ పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుల కోరిక మేరకు పరిటాల సునీతమ్మ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగింది. తాము కోరిన వెంటనే వాటర్ ప్లాంట్ ను సమకూర్చినందుకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ బి. సర్వేశ్వరి, రామగిరి మండల ప్రధాన కార్యదర్శి ఆవుల ముత్యాలప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు అప్పిరెడ్డి,రామగిరి మండలం ఉపాధ్యక్షులు ఎస్. ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షులు జి. విశ్వనాథ్, పూజారి చిన్న అక్కులప్ప, గుర్రం శ్రీనివాసులు, పేపర్ శ్రీనివాసులు, కంచికుంట దుర్గప్ప, ఎస్. క్రాంతి, కొత్తపల్లి పరమేశు, కానగలకుంట గోపాల్, వడ్డే నాగరాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల విద్యార్థులకు భూసార పరీక్షల పై ప్రత్యేక శిక్షణ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ, రసాయన శాస్త్ర విభాగము ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల మధ్య కుదిరిన అవగా హన ఒప్పందం మేరకు రసాయన శాస్త్ర విభాగంలో విద్యార్థులకు భూసార పరీక్షలపై ప్రత్యేక ట్రైనింగ్ ను ఏరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో 11 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లను, స్టైపెండ్ ను ఏరీస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ వారు అందజేశారు. కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎరిస్ అగ్రో లిమిటెడ్ కంపెనీ రీసెర్చ్ విభాగపు అధిపతి డాక్టర్ రాధిక, కంపెనీ ఫైనాన్షియల్ మేనేజర్ అబ్దుల్ రెహ్మాన్ హాజరయ్యారు. ఏరిస్ అగ్రో లిమిటెడ్ డిస్ట్రిబ్యూటర్ మేనేజర్ పద్మ మాట్లాడుతూ.. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల విద్యార్థులకు భూసార పరీక్షలలో తర్ఫీదును ఇవ్వడమే కాకుండా విద్యార్థులకు వ్యవసాయ%శీ% లో టెక్నాలజీ వినియోగించే విషయాలపై ట్రైనింగ్ ఇవ్వడానికి కంపెనీ వారు ఒప్పుకున్నారు.

కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సహదేవుడు మాట్లాడుతూ విద్యార్థులు కంపెనీ వారు కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యవసాయ సంబంధమైన విషయాలలో తాము తెలుసుకున్న విషయ పరిజ్ఞానాన్ని తమ ఊరిలో ఇతరులకు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి సవితమ్మ చొరవతో రోడ్డు సమస్య పరిష్కారం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ చొరవతో ఎటకేలకు రోడ్డు సమస్య ను అధికారులు, నాయకులు పరిష్కారం చూపారు. మండలం పరిధిలోని గంగంపల్లి పంచాయితీ పరిధిలోని డి గంగంపల్లి గ్రామంలోని వంద మంది రైతులకు సంబంధించి పొలాలకు వెళ్ళుటకు రహదారి లేక గత మూడు సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్నారని పొలాలకు వెళ్ళుటకు రహదారి కోసమని స్వయానా రైతులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికీ తేవడం ఆమె ఆదేశాల మేరకు మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, చెన్నుపాటి లక్ష్మీనారాయణ, గోరంట్ల సీఐ బోయ శేఖర్ మండల తహసీల్దార్ మారుతీ ప్రసాద్ సమక్షంలో సర్వేయర్ తాతయ్య వారి సిబ్బందితో కలసి సర్వే చేయించి రైతుల పొలాలకు వేళ్ళుటకు దారిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు మంత్రి కీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, సరేంద్ర, సక్రునాయక్, శెంకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోండి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని రెడ్డిపల్లి రామాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠ శాలలో ఇంటర్మీడియట్ సి ఈ సి గ్రూపు నందు, మిగిలిన సీట్లకు దరఖాస్తు చేసుకో వాలని ప్రిన్సిపాల్ తెలిపారు. సిఇసి గ్రూప్ నందు ఎస్సీ కులానికి సంభందించి మిగులు సీట్లు ఉన్నా యని, అందుకోసం ఈ విద్య సంవత్సరం లో పదవ తరగతి పాసైనా బాలికలకు స్పాట్ అడ్మిషన్స్ జరుగుతు న్నాయని, విద్యార్థి నులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరై కళాశాల ఆగస్టు 2 చివర తేదీగా ఉంటుం దన్నారు.మరిన్ని వివరాల వివరాల కోసంల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలని కోరారు. పాఠశాల సమయ వేళల్లో 970 4550140 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## భారతీయ జనతా పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి తరలిన నాయకులు



అమడగూరు ,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో జరిగిన బిజెపి శోభా యాత్ర, జిల్లాస్థాయి సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ , ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ను హాజరుకాగా, బిజెపి మండల అధ్యక్షులు వేమనారాయణ ఆధ్వ ర్యంలో నాయకులు తరలివెల్లి మర్యాద పూర్వ కలిశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వేమనారాయణ మాట్లాడుతూ బిజెపి శోభాయాత్ర భక్తికి క్రమశిక్షణకు ఐక్యతకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్యాత్మిక భావాలకు, సామూహిక క్రమ శిక్షణకు భారతీయ జనతా పార్టీ ప్రతీకగా నిలిచిందన్నారు. భాజపా రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకుల సహకా రంతో భారతీయ జనతా పార్టీని మండ లంలో బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రొళ్లలో వికసించిన బ్రహ్మకమలం పుష్పాలు..



రొళ్ల మేజర్ న్యూస్: బ్రహ్మ కమలం ఒక దైవీక పుష్పం ఇది చాలా అరుదైనది రాత్రిపూట వికసించి ఉదయానికి వాడిపోవడం ఈ పుష్పం యొక్క ప్రత్యేకత ఎంతో ప్రాముఖ్యత కలిగిన బ్రహ్మ కవ ంలం పుష్పాలు,సత్య సాయి జిల్లా రొళ్ల మండలం హనుమంతనపల్లి,గ్రామానికి చెందిన రైతు శ్రీ రంగప్ప,తన ఇంటి ఆవరణంలో పెంచుకున్న బ్రహ్మ కమలం చెట్టు గురువారం రోజు పది కి పైగా పువ్వులను వికసించి చాలా ఆకర్షణగ కనిపించాయి. అనంతరం బ్రహ్మ కమలం వికసించిన ప్రదేశం పవిత్రంగా భావిస్తూ.. శ్రీ రంగప్ప కుటుంబీకులు పూజలు చేశారు.

## శ్రీ సీతారాముల ఆలయమునకు శంకుస్థాపన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ముదిరెడ్డిపల్లి నందు ఉన్న దండు రోడ్డులో శ్రీ సీతారాముల దేవస్థాన ఆలయమునకు మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్ శంకుస్థాపన చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తాదులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ హరీశ్ కుమార్, ఆలయ ధర్మ కర్త శ్రీరామప్ప, కోశాధికారి మారుతి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఒప్పంద కార్మికులు 17మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృషితో మునిసిపల్ కార్యాలయం నందు ఒప్పంద కార్మికులుగా పనిచేస్తూ మరణించిన మరియు రిటైర్మెంట్ అయిన వారి స్థానంలో విధులు నిర్వహించడానికి వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం కల్పించే విషయంలో పారదర్శకంగా అందించామని మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున వెల్లడించారు. ప్రభుత్వం నుంచి 17మందికి నియామక ఉత్తర్వులు అందించారు. అనంతరం నియామక ఉత్తర్వులు అందుకున్న కార్మికులు ఎమ్మెల్యే బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కమిషనర్ లు మాట్లాడుతూ శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో గత మూడు సంవత్సరాలుగా వీరి ఉద్యోగ నియామకాలు జరగలేదని గత ప్రభుత్వం వీరిని పట్టించుకోలేదన్నారు. ఉన్న పారిశుద్ధ కార్మికుల సమస్యలను ప్రభుత్వంతో మాట్లాడి మిగతా వారికి కూడా ఉద్యోగ అవకాశాల్లో కల్పిస్తామన్నారు. ఎక్కడా ఎవరికి డబ్బులు లేకుండా అవినీతి లేకుండా పారదర్శకంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్ కుమార్, 30వ వార్డ్ టిడిపి ఇన్చార్జ్ సుమో సీనా, హరీష్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, నిజాముద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కేశవ, ఎఫ్ఎం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# మా కొద్దీ పంతులమ్మ.. పిల్లల భవిష్యత్తు ప్రశ్నార్థకం చేస్తోంది

### – గ్రామస్తుల ఆవేదన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, సృష్టించిన వారిపై దురుసుగా ప్రవర్తి స్తున్న ఓ పంతులమ్మ నిర్వాకం కారణంగా తమ పిల్లలు చదు వుకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. అంటూ ఫిర్యాదు చేసిన ఫలితం లేకుం డా పోతుందని మండ ల పరిధిలోని బ్రహ్మదేవరమర్రి గ్రామస్తులు వాపో యారు. గ్రామస్తు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని బ్రహ్మదేవుల మర్రి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలో విధు లు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ, తరచూ వివాదాలకు కారణమవుతోందని, ప్రశ్నించిన తోటి సిబ్బం ది పైన, విద్యార్థుల పట్ల, పిల్లల తల్లి దండ్రుల దురుసుగా ప్రవర్తిస్తోందని, విధుల పట్ల, విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించడం వలన చిన్నారులు తరగతి గదులు వదిలి అల్లరిగా బయట తిరుగుతున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన గ్రామ స్తులను తన భర్త పోలీస్ అధికారిని మీపై కేసులు పెడతానంటూ బెదిరిస్తున్నారన్నారు. ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వేయిం చేస్తూ, పలు పథకాలు అమలు చేస్తున్నా ఇటువంటి సిబ్బంది నిర్వాకం కారణంగా విద్యారంగం దెబ్బ తినే ప్రమాదం ఎంతైనా ఉందన్నారు. ఈమె ప్రవర్తన కారణంగా గతంలో సొంత నిధులు వెచ్చించి పాఠశాల అభివృద్ధికి కృషిచేసిన ఓ ఉపాధ్యాయురాలు సైతం విసిగి తరచు సెలవులపై వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. పాఠశాల పని వేళలో విధులు నిర్వహించగా విద్యార్థులను అనవసరంగా దూషించడం, పాఠశాలకు ఆలస్యంగా రావడం, పాఠశాల సమయానికన్నా ముందే వెళ్లిపోవడం చేస్తోందని, తద్వారా తమ పిల్లలు చదువుకు దూరం కావాల్సి వస్తోందన్నారు. ఆమె ప్రవర్తన గురించి తోటి సిబ్బందికి తెలిపిన వారు తమ నిస్స హాయతను వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ విషయాలను సుమా రు 15 రోజుల క్రితం సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి చెరలు చేపట్టలేదన్నారు. తమ పిల్లల భవిష్యత్తును గుర్తించి ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారి సందర్భంగా కోరారు.

## సింగిల్ విండో అధ్యక్షుడిగా గోపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం



అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు మండల సహకార సంఘ అధ్యక్షులుగా గుండువారిపల్లికి చెందిన గోపాల్ రెడ్డి, డైరెక్టర్లు గురువారం ప్రమాణ శ్రీకారం చేశారు. అనంతరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆశీస్సులతో తాను సింగిల్ విండో అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. మండల ప్రజలకు రైతాంగానికి న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొనడం జరిగింది. రైతుల ఉద్దేశించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు శ్యాంబాబు, నాయకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం కోడిగేనహళ్లి పంచాయతీ పెద్దిరెడ్డిపల్లిలో గురువారం బీసీ సంక్షేమ శాఖ జౌళిశాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు 90రోజులు పాటు మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి గృహంలో 140 మందికి నిర్వహించారు 90 రోజులు నేటితో పూర్తి కావడంతో శిక్షణ పొందిన మహిళలకు త్వరలో ప్రభుత్వం తరపున కుట్టుమిషన్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మాకు కల్పించినందుకు మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో పరిగి మండలం కన్వీనర్ గోవింద్ రెడ్డి ఎక్స్ ఎంపీపీ ఆదిశేషిరెడ్డి బాలాజీ సోమప్ప వెంకటేష్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**– తెలుగుభాష ఔన్నత్యాన్ని చాటడమే మా లక్ష్యం**
**– వడ్డి సుధాకర్**
**– మండలానికి మూడు బహుమ తులు అందజేస్తాం**



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల లో తెలుగు భాషపై ఆసక్తిని, అభిరుచిని కలిగిం చుటకు విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు తెలుగు భాష–ఔన్నత్యం అనే అంశంపై ఆగష్టు 7వ తేదీన బాలయేసు డిగ్రీ కళాశాలలో వ్యాస రచన వక్తృత్వ పోటీలు నిర్వహి స్తున్నామని లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు సుధాకర్ తెలియ జేశారు. ఆసక్తి కల్గిన పాఠశాల కళాశాల విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేస్తూ,ప్రతి మండలానికి ప్రథమ, ద్వితీయ తృతీయ బహుమతులు ఉంటాయని,గెలుపొందిన విజేతలకు 28వ తేదీ నిర్వహించబోయే కార్యక్రమంలో బహు మతులు ప్రధానం చేయనున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను 9908287127 నెంబర్ కు పంపాలని తెలియజేశారు.

## రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన.. తరలి వెళ్లిన బిజెపి నాయకులు

మడకశిర మేజర్ న్యూస్: జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వీ.ఎన్. మాధవ్ సారథ్యంలో గురువారం నిర్వహించిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి మడకశిర నియోజకవర్గ నుండి ఇంచార్జ్ కే . బసవరాజు, కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. రాయలసీమ పర్యటనలో భాగంగా పుట్టపర్తి లో జరుగు విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ గురువారం పుట్టపర్తి కి వచ్చారు. ఈసందర్భంగా మడకశిర నియోజకవర్గంలోని బిజెపి నాయకులు మడకశిర పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ కే . బసవరాజు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ సారథ్యంలో ఐదు మండలాల నుంచి ముఖ్య నాయకులు బయలుదేరి వెళ్లారు. అనంతరం పుట్టపర్తి లో రాష్ట్ర అధ్యక్షులు పి.వి. ఎన్. మాధవ్ ని రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ.విష్ణు వర్ధనరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కు శాలువా కప్పి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్ మడకశిర బిజెపి నాయకులు సన్మానించారు.



# చిట్ట చివరి గ్రామం వరకు భాజపాను తీసుకు వెళ్తాం..

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలి..- భాజపా రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కల చిట్ట చివరి గ్రామం వరకు భారతీయ జనతా పార్టీని విస్తరిస్తామని రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం బిజెపి కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు జిఎం శేఖర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీని విస్తరించడంలో భాగంగా ప్రతి గ్రామానికి పార్టీ శ్రేణులు వెళ్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలోని చిన్నచిన్న జాతుల వద్దకు వెళ్లడానికి భారతీయ జనతా పార్టీ ప్రయత్నం చేస్తోందని అందులో భాగంగా ఆగస్టు 30వ తేదీ విజయవాడలో పెద్ద సదస్సు నిర్వహించ బోతున్నామన్నారు. సంచార జాతులు -మన సంస్కృతికి వారసులు ,సాంప్రదాయానికి వారదులు అనే నినాదంతో 56 జాతులతో కలసి సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు.



సదస్సు ద్వారా వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా ఆగస్టు మూడవ తేదీ విజయవాడలో సంచార జాతుల స్థితిగతుల అధ్యయనంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించ బోతున్నామన్నారు. "అనంత" అనే పేరుతో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు హార్టికల్చర్ క్లస్టర్ హబ్ రాబోతుందని, అనంత అనే బ్రాండ్ ద్వారా అరటి, దానిమ్మ, జామ, డ్రాగన్ ఫ్రూట్ లను ఎంపిక చేయడం జరిగిందని, దేశంలో 24 క్లస్టర్లు మంజూరు కాగా అనంతపురం జిల్లాలో ఒక క్లస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మామిడి పంట సాగుకు మన ప్రాంతం ఎంతో ప్రసిద్ధి చెందిందని, మామిడికి ప్రత్యేక క్లస్టర్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. శ్రీ సత్య సాయి ట్రస్ట్ ద్వారా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో తాగునీటి సౌకర్యం తో పాటు వైద్య సౌకర్యాలు అందుతున్నాయని ఆయన కొనియాడారు. శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా సత్యసాయి బాబా చేపట్టిన సేవా కార్యక్రమాలను గుర్తిస్తూ వంద రూపాయల కాయిన్ విడుదల చేయబోతున్నామన్నారు. శ్రీ సత్యసాయి జయంతి వేడుకలకు ఈ ఏడాది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రానున్నారని, ప్రధాని మంత్రి రాక సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో పుట్టపర్తికి ఐటీ టెక్నాలజీకి సంబంధించిన పరిశ్రమలు రాబోతున్నాయని ఆయన తెలిపారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఘన సన్మానం

## - వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, నాయకులు

మడకశిర మేజర్ న్యూస్:శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని గురువారం జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, మడకశిర నియోజకవర్గ వివిధ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు ధర్మవరంలోని ఆయన స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు..ఈ సందర్భంగా గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని ఇందుకు తమ సహకారం ఉంటుందన్నారు. అదేవిధంగా కమిటీల ఎంపికలో పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం ఎస్సీ విభాగం తాలూకా అధ్యక్షులు నారాయణస్వామి, నియోజకవర్గ



యువజన విభాగం అధ్యక్షులు కురుబ శేషాద్రి, వైయస్సార్ పార్టీ దళిత సీనియర్ నాయకులు చౌడప్ప, నాగరాజు, మండల ఎస్సీ సెల్ నాయకుడు టిడిపల్లి రంగనాథ్, అశ్వర్ధ పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

# అందరూ కలిసిమెలిసి ఉండాలి..

## - సమానంగా స్వేచ్ఛగా జీవించాలి - ప్రతి ఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలి.

## - కాళసముద్రం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవ సభలో జిల్లా ఎస్పీ వి.రత్న

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ప్రతి వ్యక్తి సమాజంలో స్వేచ్ఛగా సమాన త్వం తో జీవించే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని, అంద రూ కలిసిమెలిసి ఉండాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న సూచించారు. గురువారం సాయం త్రం కదిరి మండలం లోని కాళ సముద్రం లోని జిల్లా పరిషత్ పాఠశాలలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎస్పీ మాట్లాడుతూ భారతదేశంలో విభిన్నమైన పరిస్థి తులు, సంస్కృతు లు ఉన్నాయని, అందరూ సమానత్వంగా జీవిం చే హక్కు భారత రాజ్యాంగం కల్పించిం దన్నారు.ప్రజల మధ్య అసమా నతలు తొలగిపోయినప్పుడే సామాజిక వివక్ష తొలగిపోతుందని అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వపరంగా ప్రజ లకు ఎలాంటి సౌక ర్యాలు ఉన్నాయి. అందుకు సమానంగా స్వేచ్ఛగా జీవించడానికి ప్రభుత్వం కల్పించిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. నిరక్ష రాస్యత, పేదరికంతో





వెనుకబడిన ప్రజల కు పౌర హక్కుల పరిర క్షణ గురించి అవగా హనకల్పిం చాలన్నారు. సమానత్వ హక్కు, స్వేచ్ఛ హక్కు పీడన నిరోధక హక్కు, విద్యా సంస్కృతిక హక్కు లను కాపాడుకో వాలంటే పౌరులు భారత రాజ్యాంగం లోని ముఖ్యమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో రక రకాల నేరాలు జరుగుతున్నాయని, వాటిని ఎలా ఎదుర్కోవాలో వాటి పట్ల మహిళలు చిన్నారులు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఎస్పీ సూచించారు. చిన్న వయసులో పిల్లలు సెల్ ఫోన్ వాడడం వల్ల ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయన్నారు. గ్రామంలో అందరూ కలిసిమెలిసి జీవించాలని, గ్రామంలో ఎవరు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా ఉండాలని ఎస్పీ సూచించారు. అంతేగాకతల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక ప్రవర్తన పై దృష్టి పెట్టాలన్నారు. పౌరులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు పోలీసులకు సహకరించాలని కోరారు. భారత దేశంలో పౌర హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తుల అందరి చేత కదిరి డిఎస్పి శివ న్నారాయణ స్వామి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో , డీఎస్పీ శివన్నారాయణ స్వామి, సిఐలు నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు ఉపాధ్యా యులు , గ్రామస్తులు ,మహిళలు విద్యార్థినిలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హిజ్రాలను మోసం చేసి రూ.2 కోట్లు కాజేసిన మోసగాళ్లు

## - ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని చెప్పి మోసం

## - పోలీస్ స్టేషన్ వద్ద హిజ్రాల ఆందోళన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని లెక్చరర్స్ కాలనీ సమీపంలో, కొంతమంది నాయకులు ఇళ్ల పట్టాలిస్తామని చెప్పి ఒక్కొక్కరు వద్ద నుంచి రూ.50 వేలు వసూలు చేశారు. సుమారు వందమంది పైన బాధితులు ఉన్నారు. కోట్ల రూపాయల డబ్బును మోసం చేసిన కారణంగా కారినాడు మూడవ పట్టణం పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. మోసపోయిన వారిలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి కూలినాలు చేసుకునే వారు ఉన్నారు. గతంలో చాలాసార్లు పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేసినప్పటికీ తమకు న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారుల స్పందించాలని తాము హిజ్రాలమై ప్రతిరోజు బెగ్గింగ్ చేసుకుని. రూపాయి రూపాయి కూడా పెట్టుకుని డబ్బులు పోగేసి ఇళ్ల స్థలాల కోసం, డబ్బులు కూడా పెట్టుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.





# రాయలసీమ ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్ ఫ్యాక్టరీ ఏమైంది..?

- బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో పరిపాలన గాడి తప్పింది.
- ఏపీ ప్రభుత్వం సంవత్సర కాలంలో 1.70 వేల కోట్ల అప్పు చేసింది
- 146 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని ట్రంప్ బెదిరింపులకు గురి చేస్తున్నారు
- ధర్మవరంలో జరిగిన సిపిఐ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప స్టీల్ ఫ్యాక్టరీ ఏమైందని, బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాల కాలంలో పరిపాలన గాడి తప్పింది అని, ఒక సంవత్సర కాలంలో 1.70 వేలకోట్ల అప్పు తేవడం జరిగిందని ఏపీ. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన భారత కమ్యూనిస్టు పార్టీ రెండవ జిల్లా మహాసభలకు వారు ముఖ్యఅతిథిగా రామకృష్ణ తోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్, జాన్సన్ బాబు, ఏఐకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, చేనేత చేతివృత్తి రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రాజారెడ్డి, ఐపిటిఏ రాష్ట్ర కార్యదర్శి చంద్రనాయక్ తదితరులు విచ్చేశారు.విచ్చేశారు. ఈ మహాసభకు సభ అధ్యక్షులుగా శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల పాలిట శాపంగా మారాయని, కార్పొరేట్ సంస్థలకు ఊడిగగా మారాయని వారు తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంవత్సర కాలంలో 21సార్లు ఢిల్లీకి వెళ్లి 1.70 వేలకోట్ల అప్పు తెచ్చారని, రాజధాని కోసం 31 వేల కోట్లు అప్పు, ఆంధ్రాలో 26 జిల్లాలలో ట్రూ అప్ చార్జీ పేరుతో 15,480 కోట్లు పెంచడం ఎంతవరకు సమంజసమని వారి ప్రశ్నించారు. 146 కోట్ల జనాభా కలిగిన భారతదేశాన్ని ట్రంప్ బెదిరింపులకు చేస్తున్నారని, మరి ప్రధానమంత్రి మోడీ ఎందుకు మౌనంగా ఉన్నారని వారు నేరుగా ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి తీరుతామని వారు సవాల్ విసిరారు. వందేళ్లుగా పోరాటం మరో వందేళ్లు పోరాడుతామని వారు తెలిపారు. పేద ప్రజలకే సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఎంతటికైనా సిపిఐ పార్టీ తెగిస్తుందని తెలిపారు. ఈ మహాసభలలో సమస్యలకు పరిష్కారం చూపేందుకు తగిన నిర్ణయాలు కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. క్రియాశీలక ఉద్యమాలకు సిపిఐ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు. కష్టజీవులకు అండ ఎర్రజెండా ఎప్పుడూ ఉంటుందని వారు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీలు అమలు చేయకుండా ప్రజలపై విద్యుత్ బా మోపాడు అని తెలిపారు. భారతదేశంలో వందేళ్లు పూర్తి చేసుకున్న పార్టీలు కాంగ్రెస్, సిపిఐ మాత్రమేనని వారు స్పష్టం చేశారు. ఆనాడు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సిపిఐ పోరాటం చేసిందన్నారు. సిపిఐ పార్టీ అధికారం కోసమో, డబ్బు కోసమో, ఆరాటపడలేదని, అధికారులు లేకపోయినా ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు కేంద్రంలో బిజెపి 11 సంవత్సరాల పరిపాలన కొనసాగించింది కదా పేద ప్రజలకు ఏమి చేసిందో చెప్పాలని వారు తెలిపారు. రైతుల సమస్యలకు పరిష్కారం, నల్లధనం, జనధన్ ఖాతాలకు నగదు జమ ఏమైందని వారు తెలిపారు. యువతకు ఉద్యోగాలు లేవని, ధరలు తగ్గింపు లేదని, అవినీతిని నిర్మూలన చేయుటలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలము అయ్యారని మండిపడ్డారు. నేడు దేశంలో రైతులు అప్పుల ఊబిలో చిక్కుకున్నారని, కానీ అదాని, అంబానీతో పాటు 72 శాతం మంది కోటీశ్వరుడు ఆస్తుల రెట్టింపు అయ్యాయని తెలిపారు. ముఖ్యమంత్రి







చంద్రబాబు నాయుడుకు రాజకీయ పరిపాలన ఉన్నా కూడా పరిపాలన గాడి తప్పడం ప్రజల దురదృష్టమని తెలిపారు. మోడీకి తానా అంటే తందానా అంటూ వంత పాడుతూ డబ్బులు ఇంజన్ సర్కారును నడపలేక కోట్ల అప్పు రాష్ట్రానికి మార్చారని వారు మండిపడ్డారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా విద్యుత్ ఛార్జీలు రూ.15,480 కోట్లు పెంచాడని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పేరుతో ముఖ్యమంత్రి సింగపూర్లో ఉపముఖ్యమంత్రి సినిమాల్లో ఉన్నారని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా రాష్ట్ర విభాగం నాయకురాలు పద్మావతమ్మ, ప్రజానాట్యమండలి ప్రేమ్ కుమార్, రాందాస్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మహేంద్ర, జిల్లా అధ్యక్షులు మూర్తి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సకల రాజా, నరసింహులు, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా నాయకురాలు జయలక్ష్మి, డిహెచ్పిఎస్ అంజన్ బాబు, రామకృష్ణ,ప్రజా సంఘాలు దాదా పీర్, వినోద్ ,సురేంద్ర చౌదరి, ఆంజనేయులు, కదిరప్ప, బాలస్వామి, పవన్, మహదేవ్ కమతం కాటమయ్య, ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి రమణ, శ్రీనివాసులు,చేనేత జిల్లా కార్యదర్శి వెంకటనారాయణ, చేనేత జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, సత్యసాయి జిల్లాల నుండి సిపిఐ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేశారు.

## జేఎన్టీయూఏ పరీక్షా ఫలితాలు విడుదల

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో జూన్, జులై నెలలలో నిర్వహించిన పరీక్షలు బీటెక్ నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 20) అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు, ఎంబీఏ రెండవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎంబీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ ఫలితాలు, ఎంసీఏ రెండవ సెమిస్టర్ (ఆర్ 21) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఎంసీఏ ఒకటవ సెమిస్టర్ (ఆర్ 21) సప్లిమెంటరీ ఫలితాలు, ఫార్మా.డి. నాలుగవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్ 17) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు, కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్, అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ని సంప్రధించాలని తెలిపారు.



## గ్రామీణ సమస్యల పరిష్కారానికి
## మీ సమస్య- మా బాధ్యత కార్యక్రమం

**మండల కన్వీనర్ పంపు కొండప్ప**



**రాప్తాడు మేజర్ న్యూస్ :** సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీల్లో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . మండల పరిధిలోని బండమీద పల్లి గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలతో మండల నాయకులు అధికారులు మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి మండల కేంద్రానికి ప్రజలు రాకుండా అధికారులు ప్రజల వద్దకు వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని అన్నారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో నాయకులకు అధికారులకు అందజేశారు ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 184 అర్జీలు అందాయని అధికారులు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు అన్ని శాఖల అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## స్మశాన వాటిక సమస్యను పరిష్కరించండి

- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ కు విజ్ఞప్తి
- 25, 26, 27, 28 వార్డులలో మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం
- పాల్గొన్న పరిటాల శ్రీరామ్



**శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్మశాన వాటిక లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని 28వ వార్డుకు చెందిన ప్రజలు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ధర్మవరం పట్టణంలో ఆయన చేపట్టిన మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. 25 వ వార్డు ఎర్రగుంట సర్కిల్ పార్థసారథి నగర్ సచివాలయం వద్ద, 26వ వార్డు లక్ష్మీ చెన్నకేశవపురం సచివాలయం వద్ద, 27వ వార్డు ఇందిరమ్మ కాలనీ షాది మహల్ వద్ద, 28వ వార్డు కేతిరెడ్డి కాలనీ సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ స్వయంగా పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. హౌస్ మ్యాపింగ్, కొత్త రేషన్, కార్డులు పింఛన్లు ఇళ్ల స్థలాలు వంటి వాటి మీద ఎక్కువగా అర్జీలు ఇచ్చారు. స్థానిక నాయకులు ఈ సమస్యల మీద ప్రత్యేకంగా నోట్ చేసుకొని శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు. అర్జీదారులతో ఓపిగ్గా మాట్లాడి కొన్ని సమస్యలకు నిర్ణీత గడువులోగానే పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. మరికొన్నింటి సమస్యల పరిష్కారానికి సమయం పడుతుందని స్పష్టత ఇచ్చారు. ఈ కార్యక్రమం ఏర్పాటుపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి కాలనీ వాసులు తమ ప్రాంతంలో స్మశాన వాటిక సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పట్టణం మధ్యలో ఉన్న స్మశాన వాటికలో కూడా స్థలం ఉండటం లేదన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని శ్రీరామ్ కు విజ్ఞప్తి చేయగా.. కచ్చితంగా దీని గురించి మున్సిపల్ అధికారులతో మాట్లాడి అనువైన స్థలం చూపిస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం ప్రారంభమైందని... మొత్తం అన్ని సచివాలయంలో పరిధిలో సమస్యలు స్వీకరించిన తర్వాత వాటి పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, సందా రాఘవ, బొట్టు కృష్ణ, టైలర్ గోపాల్, చీమల నాగరాజు, అత్తర్ రహీం భాష, సచివాలయం అడ్మిన్ సాయి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్ బోర్ మీటర్ షార్ట్ సర్క్యూట్..

**మరమ్మతులు చేయించిన జనసేన వీర మహిళ విజయదుర్గ**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జనసేన వీర మహిళ విజయదుర్గ 46వ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్నారు. ఇటీవల డ్రైనేజీ సమస్య పరిష్కారంలో ఆమె చూపిన చొరవ అందరి అభినందనలు పొందింది. తాజాగా 46వ డివిజన్ 15వ క్రాస్ లో బోర్ మోటార్ మీటర్ షార్ట్ సర్క్యూట్ కావడంతో విద్యుత్ షాక్ కొడుతోందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించిన జనసేన 46వ డివిజన్ ఇంచార్జ్ విజయదుర్గ మున్సిపల్ ఎలక్ట్రీషన్ తో మాట్లాడి నూతన విద్యుత్ బోర్డ్ ఏర్పాటు చేయించారు.




## శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి నిత్యావసర సరుకులు పంపిణీ

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గాజులపల్లి సమీపం లో ఉన్న శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమానికి గురు వారం గోపీనాథ్ (పీ ఈటీ) గారాల పట్టిక కుమార్తె నైషిత పుట్టి నరోజు సందర్భంగా ఆశ్రమంలో పుట్టి నరోజు వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. తొలిత కేక్ కట్ చేసి వృద్ధుల సమక్షంలో పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జన్మదిన వేడుకలను నిర్వహించి, అనంతరం శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమానికి 5000 రూపాయలు విలువ చేసే నిత్యవసర సరుకులు వృద్ధుల సంక్షేమానికి నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సం దర్భంగా ఆశ్రమ నిర్వాహకురాలు అరుణ జ్యోతి మాట్లా డుతూ పుట్టినరోజు జరుపుకుంటున్న నిషిత కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేశారు. వారి కుటుం బం ఎప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని వృద్ధులు తరపున, శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోపీనాథ్ కుటుంబ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

## గాయపడ్డ చిరంజీవిని పరామర్శించిన వైసిపి నాయకులు..



మడకశిర మేజర్ న్యూస్:సత్య సాయి జిల్లా మడకశిర మండల పరిధిలో గల గౌడనహళ్లి పంచాయతీ తురకవాండ్లపల్లి కి చెందిన వైయస్సార్సీపీ సీనియర్ నాయ కుడు చిరంజీవి కొద్ది రోజుల క్రితం తన వ్యవసాయ పొలంలో ప్రమాదవశాత్తు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం గురువారం తన స్వగ్రా మానికి తిరిగి రావడంతో విషయం తెలుసుకున్న వైసిపి నాయకుడు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు,నరసింహమూర్తి, మడకశిర వైసీపీ,యువజన విభాగం అధ్యక్షుడు,శేషాద్రి,రవికుమార్,రంగనాథ్, తిప్పన్న,తదితరులు బాధితుడి ని పరామర్శించి అతని ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు.

## 2న ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : విద్యారంగ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో ఆధ్వ ర్యంలో ఈ నెల 2న జిల్లా కలెక్టర్ కార్యా లయం ఎదుట నిర్వ హిస్తున్న ధర్నా కార్య క్రమాన్ని విజయ వంతం చేయాలని జిల్లా ఫ్యాప్టో చైర్మన్ హరి ప్రసాద్ రెడ్డి, సెక్రటరీ జనరల్ గౌస్ లాజమ్ తెలిపారు. గురువారం వర్చువల్ గా జరిగిన ఫ్యాప్టో సర్వసభ్య సమావేశం నందు వారు మాట్లా డారు. ఫ్యాప్టో ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో సంఘ సభ్యులు కోనంకి అశోక్, షర్ఫోద్దీన్, శ్రీనివా సులు, సుధాకర్, చంద్ర, బి.హరి ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సురేంద్ర ,షమీవుల్లా ,రామక్రిష్ణ, వెంకటేష్ , శివకుమార్,వెంకట నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలకు తరలిన పురం నాయకులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : సిపిఐ శ్రీసత్యసాయి జిల్లా 2వ మహాసభలు రెండు రోజులు ధర్మవరం పట్టణంలో జరుగుతున్న సందర్భంగా హిందూపురం నుండి 500మంది కదిలిన ఎర్ర సైనికులు సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎర్రజెండాలు పట్టుకొని ధర్మవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పేదల కోసం పోరాడేది ఎర్రజెండా ఒక్కటే, ఎరుపులోన మెరుపుంది పోరాడే శక్తి ఉంది అంటూ పెద్ద ఎత్తున నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు మారుతి రెడ్డి మరియు ఇస్మాయిల్, పార్టీ కార్యవర్గ సభ్యులు చాంద్ భాషా, శ్రీనివాసులు, కమల్ భాషా, నౌషాద్, సమివుల్లా, అన్సార్, సురేష్, ఇమ్రాన్ ఖాన్, అనుష, సబీరా కస్తురి, మాబ్జాన్, ముంతాజ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందజేత

**– దాతృత్వాన్ని చాటుకున్న ఉపాధ్యాయులు – అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న ఉపాధ్యాయులు**

అనంతపురం, మేజర్ న్యూస్ : టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని ఉపాధ్యాయుల బృందం గురువారం అందజేశారు. నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న టిబి కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధితో బాధపడుతున్న వారికి ఆరు నెలలకు సరిపడా పౌష్టిక ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నగరంలోని ఓల్డ్ టౌన్ ప్రభుత్వ పాఠశాల నంబర్ 2 లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కృష్ణశాస్త్రి, ఆయన సన్నిహితులు నాగేంద్ర బాబు, రంగప్ప, శ్రీనివాసులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. సమాజంపై ప్రత్యేక బాధ్యత కలిగే విధంగా ప్రతి ఒక్కరూ ఇలాంటి సామాజిక కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరుతూ వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున టీబీని నివారించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరు పాటించాలని, టీబీ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహకారాన్ని అందించాలని వారు పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయపడాలని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలలో ప్రతి



ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని తోటి వారికి సహాయం చేయాలని గొప్ప మనస్తత్వం కలిగి ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని చేపడుతున్నామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా టీబీ వ్యాధితో బాధపడుతున్న వారు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి సెంటర్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాల ప్రభావంతో పెరుగుతున్న క్యాన్సర్లు

**– అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం**

**– డా. యశో వర్ధన్ మంగిసెట్టి, కన్సల్టెంట్ క్లినికల్, ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ అలర్జీ స్పెషలిస్ట్ కిమ్స్ సవేరా, అనంతపురం**



అనంతపురం, మేజర్ న్యూస్ : ప్రతి ఏడాది ఆగస్టు 1న మనం అంతర్జాతీయ ఊపిరితిత్తుల క్యాన్సర్ దినోత్సవం నిర్వహించు కుంటాం. ఇది ఊపిరితిత్తుల సమస్య మాత్రమే కాదు, ఇది ప్రాణాలు, కుటుంబాల, భవిష్యత్తుల సమస్య. ఈ సంవత్సరం థీమ్ "యునైటెడ్ బై యూనిక్". ప్రతి రోగి ప్రయాణం ప్రత్యేకమైనదే అయినా, మేమంతా ఆశతో, సహాయంతో, చర్యతో ఏకమై ఉన్నాము అన్న భావనను గుర్తు చేస్తుంది.

**ఇది అనంతపురం ప్రజలకు ఎందుకు ముఖ్యమైంది?**

ఊపిరితిత్తుల క్యాన్సర్ అనేది పెద్ద నగరాల్లో మాత్రమే ఉన్న సమస్య కాదని మనం అర్థం చేసుకోవాలి. ఇక్కడ మన ప్రాంతంలో కూడా కేసులు పెరుగుతున్నాయి. పంట మందుల వాసనలకు గురైన రైతులు, దుమ్ము మరియు ఆస్బెస్టాస్ పట్ల బాధితులైన కార్మికులు, అలాగే ఇంట్లో కట్టెలు పెట్టి వంట చేస్తున్న మహిళలు కూడా ప్రమాదంలో ఉన్నారు. ఇది పొగతాగేవారికే వస్తుంది అనే అపోహ పొరపాటు.

**కొన్ని అపోహలను తుడిచేయాలి:**

అపోహ: ఊపిరితిత్తుల క్యాన్సర్ పొగతాగేవారికే వస్తుంది

నిజం: కాలుష్యం, పాసివ్ స్మోక్, కెమికల్స్ వంటి వాటికి గురైన నాన్-స్మోకర్స్‌కు కూడా రావచ్చు.

**అపోహ: క్యాన్సర్ అంటే మరణమే**

నిజం: ప్రారంభంలో గుర్తిస్తే చికిత్స చేయగలిగే వ్యాధి. ఈ రోజుల్లో ఇమ్యునోథెరపీ, టార్గెటెడ్ డ్రగ్స్ వంటివి జీవించడానికి కొత్త అవకాశాలు ఇస్తున్నాయి.

**అపోహ: ఊపిరితిత్తుల క్యాన్సర్ తేలికగా లక్షణాలు చూపిస్తుంది**

నిజం: చాలా సందర్భాల్లో మౌనంగా ఉంటుంది. నిత్యమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, బరువు తగ్గడం వంటివి ఎప్పటికీ అలక్ష్యం చేయకూడదు.

**చిన్న పట్టణాల్లో కూడి కొత్త ఆశలు**

ఈ రోజుల్లో మన అనంతపురంలో కూడా ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. సిటి స్కాన్లు, బ్రోన్కోస్కోపీ, ఈబస్ , బయాప్సీ వంటివి మరింత ఖచ్చితంగా డయాగ్నోసిస్ చేసేలా సహాయపడుతున్నాయి. చికిత్సలు ఇప్పుడు జన్యుపరమైన సమాచారం ఆధారంగా వ్యక్తిగతంగా ఇవ్వబడుతున్నాయి.నిరోధమే రక్షణ పొగ తాగే అన్ని రూపాలనూ (సిగరెట్లు, బీడీలు, హుక్కా, పానపోగు) మానేయండి

**కెమికల్స్, దుమ్ము, పాసివ్ స్మోక్ నుంచి కాపాడుకోండి**

ఇంటి వాతావరణాన్ని మెరుగుపరచండి, శుభ్రమైన వంట ఇంధనాలు వాడండి. మీరు 40 పైబడి, ప్రమాద కారకాలు ఉన్నట్లయితే స్క్రీనింగ్ చేయించుకోండి యునైటెడ్ బై యూనిక్ ఓ బలమైన సందేశం ప్రతి ఒక్కరి పోరాటం భిన్నమైనదే, వారి జీవనశైలి, వారికున్న ప్రమాదాలు, వారి శరీర ప్రతిస్పందన. కానీ మమ్మల్ని కలుపుతోన్నది మనసు, అవగాహన, సమయానికి తీసుకున్న చర్య.

## న్యాయం కోసం వెళితే కటకటాల పాలు చేశారు

**– స్టేషన్ వద్ద ఉద్రిక్తత**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తమ పొలంలోని మొక్కలను అక్రమంగా ఓ వ్యక్తి తొలగించా రంటూ తనకు న్యాయం చేయాలని వెళ్లిన బాధితుడుని అక్రమంగా కటకటాల పాలు చేశారంటూ బి కొట్టాల కు చెందిన గ్రామస్తులు స్టేషన్ను చేరుకోవడంతో కొద్దిపాటి ఉద్రిక్తత నెలకొంది. మండల పరిధిలోని బి కొట్టాలకు చెందిన గంగప్ప తన పొలంలో మామిడి మొక్కలు నాటుకోవడం జరిగిం దని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వాటిని అక్రమంగా తొలగించడంతో తనకు న్యాయం చేయాలంటూ బుధవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిం దన్నారు. గురువారం విచారిస్తామని పోలీసులు తెలప డంతో గురువారం స్టేషన్కు వచ్చిన బాధితుడు గంగప్పను పోలీసులు కటకటాల పాలు చేశారని తెలియడంతో బి. కొట్టాలి చెందిన పలువురు గ్రామస్తులు స్టేషన్ వద్దకు చేరుకొని , పోలీసుల తో వాగ్ వివాదాలకు దిగడం జరిగింది. కొద్దిసేపు స్టేజిలు సమీపాన ఉద్రిక్త నెలకొంది, అనంతరం పోలీసులు బాధితు డిని వదిలిపెట్టడంతో గ్రామస్తులు గ్రామానికి తిరిగి వెళ్లారు.

## ఔట్సోర్సింగ్ పద్ధతిలో హెవీ డ్రైవర్గా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం డిపోలో అవుట్ సోర్సింగ్ హెవీ డ్రైవర్గా పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానించ బడుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హతలు 1. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడి 18 నెలలు అనుభవం కలిగి ఉండవలెను 2. ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారిచే డ్రైవింగ్ లైసెన్స్, క్లియరెన్స్ కలిగి ఉండవలెను, 3. కనీస వయసు 18 సంవత్సరాలు ఉండవలెను, 4 ఏపీఎస్ఆర్టీసీ వారి మెడికల్ స్టాండర్డ్స్ ప్రకారం శరీర దారుఢ్యము కలిగి ఉండవలెనని అర్హత కలిగిన వారు వారి దరఖాస్తులు డిపో మేనేజర్ కార్యాలయానికి సర్టిఫికెట్స్ తో 7వ తేదీలోగా అందజేయాలని కోరారు.





## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు “అనంత కృతజ్ఞత” ఆత్మీయ సత్కారం...

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ సర్వీస్ కాలంలో దశాబ్దాల కాలంగా విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేసిన వివిధప్రభుత్వ ఉద్యోగులకుఆత్మీయ సన్మాన సభా కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పాల్గొన్నారు. ఈసందర్భంగాపదవివిరమణ చేసినఉద్యోగులకుతొలుత ఇన్చార్జి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూపదవి విరమణ చేసిన ప్రతి ఉద్యోగి తమ భావి జీవితం ఆనందంగా గడపాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా వివిధ శాఖల్లో ప్రభుత్వవిధులు నిర్వర్తించి ఈ రోజు పదవి విరమణ పొందిన 15 మంది ఉద్యోగస్తుల సేవలను గుర్తించి ఒక మంచి వాతావరణం లో జిల్లాప్రభుత్వ యంత్రాంగం తరపున ఆత్మీయ సత్కారంకార్యక్రమంనిర్వహించడంఎంతో హర్షణీయం అని అన్నారు. ఉద్యోగంలో చేరిన ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి గా ఉంటుందని తెలిపారు. పదవి విరమణ తర్వాత ఉన్న శేష జీవితాన్ని తమకుటుంబసభ్యులమధ్యనసుఖసంతోషాలతో గడపాలని సూచించారు. అలాగే పదవి విరమణ అనంతరం సమాజసేవకు దోహదపడాలని ఆకాంక్షించారు. ప్రస్తుత ఉద్యోగులకు పదవి విరమణ ప్రయోజనాలు పొందేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు ఎంతో అంకితభావంతోఆయాప్రభుత్వ శాఖల ద్వారా ప్రజలకు సేవలు అందించి ప్రభుత్వ యంత్రాంగంచేపట్టిన కార్యక్రమాల్లో తమవంతుగా వి ధులతో భాగస్వాములై శ్రమించి ఆ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయుటకు కృషి చేసి నందుకు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగావారికి కృతజ్ఞతలు తెలిపారు. డి ఆర్ ఓ మరియు అసిస్టెంట్ కలెక్టర్ కూడా రిటైర్డ్ ఉద్యోగుల సేవల గురించి మాట్లాడారు. భవిష్యత్ కాలంలో ఆయురారోగ్యాలతో తమ ఆశయాలను లక్ష్యాలను నెరవేర్చుకునేందుకు ప్రయత్నించాలని సూచించారు.

## పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### – పంచాయతీ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులకు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని గురువారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ ను ఏపీ పంచాయతీ కార్యదర్శులు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఈవో పేరు మార్పు, గ్రేట్ సిస్టమ్ తగ్గింపు, జి ఎస్ డబ్ల్యూ ఎస్ సర్వే ల ఒత్తిడి, ఐ వి ఆర్ ఎస్ సమస్యలను రాజేంద్రప్రసాద్ దృష్టికి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ త్వరలో డిప్యూటీ సీఎంను కలిసి సమస్యలను వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కమల కరుణ, రాఘవేంద్ర, రఘు, బెన్నీ బాబు, హరినాథ్, నవీన్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేకుండా సరఫరా – ఏడిఏ

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రైతులు పంటల సాగుకు అవసరమైన ఎరువులు కొరత లేకుండా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అనంతపురము ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లాకు చేరుకున్న కోరమండల్ కంపెనీకి చెందిన 10:26:26 రకం ఎరువు 1316 మెట్రిక్ టన్నులు, ఫ్యాక్ట్ కంపెనీకు చెందిన అమ్మోనియం సల్ఫేటు ఎరువు 836 మెట్రిక్ టన్నుల ఎరువులను ఏడిఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖరీఫ్ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరికీ అరబికేలు, ఫర్టిలైజర్స్ షాపులు, డీలర్ల దగ్గర అందుబాటులో ఎరువులు ఉంటాయని ఆయన తెలిపారు.



## ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

అమడగూరు, మేజర్ న్యూస్:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని గురువారం మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు ఆవిష్కరించారు. మొదటగా ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాజీ మంత్రపల్లె రఘునాథ్ రెడ్డి మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సర్కిల్ నందు ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీ రామారావు తెలుగు ఆంధ్రుల హ క్కుల కోసం, ఆంధ్రుల ఆత్మ అభిమానం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించా రన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం ఎన్టీ రామారావు ఆనాడు కాంగ్రెస్ పైన రాజకీయ పోరాటం చేసి ఆంధ్రుల హక్కుల కోసం పోరాటం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఒకే తాటిపై తెచ్చి ఆంధ్రుల ఆత్మ అభిమానం సాటి చెప్పారు. ఇలాం టి మహోన్నత వ్యక్తి మన ఆంధ్ర రాష్ట్రంలో పుట్టడం మన గర్వం చదగ్గ విషయం అదే విధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలలో ఆగస్టు 2వ తేదీన రైతు భరోసా 7వేలు ఖాతాల్లో జమ చేయడం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పథకం అమలు చేయడం జరిగిందని, కొంత మంది లబ్ధిదారులకు తొందరలోనే నిధులు విడుదల చేస్తార న్నారు.



అదేవిధంగా కూటమి ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి పల్లె వివరించారు అదేవిధంగా మండల వ్యాప్తంగా 601సీసీ రోడ్లు మంజూరు చేసి పూర్తి చేసినట్లు తెలియజేశారు. మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహా విష్కరణకు స్థల పూజ ఏర్పాటు చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు లీడర్లు కార్యకర్తలు గ్రూపులుగా ఉండకుండా ఒకే తాటిపై నడచాలని సూచించారు. ఈ కార్యక్రమంలోసింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, సర్పంచ్ షబ్బీర్, కాలే నాయక్, శ్యాం బాబు, సీనియర్ టిడిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పుట్టపర్తి టిడిపి అధ్యక్షుడు అంజనప్ప, కృష్ణమూర్తి, పెద్దన్న, ఉత్తప్ప, రెడ్డప్ప, నారాయణస్వామి, గంగులప్ప పాల్గొన్నారు.

## రాగి పంట సాగు విస్తీర్ణాన్ని పెంచండి

### – జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైల కుమారి, మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో ని మండల వ్యవసాయ అధికారి వారి కార్యాలయంలో గురువారం రైతు శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైల కుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు శైల కుమారి మాట్లాడుతూ, విత్తన శుద్ధికి జీవన ఎరువులు అయినా రైజోబియం, ఆసిటోబాక్టర్, పి ఎస్ బి వంటి జీవన ఎరువులను వాడటం వలన 15% ఎరువులను ఆదా చేసుకోవచ్చు అన్నారు. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను ఉపయోగించడం వలన భూసార పరిరక్షణతో పాటు పంట సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని రైతులకు ఆమె సూచించారు. అదేవిధంగా అన్ని పంటల్లో కూడా నానో యూరియా మరియు నానో డీఏపీ ఉపయోగించవలన నేల ఆరోగ్యంతో పాటు పెట్టుబడి ఖర్చు కూడా తగ్గుతుందని తెలిపారు. అనంతరం వ్యవసాయంలో నూతన సాంకేతిక ఒరవడలు డ్రోన్ ద్వారా మందుల పిచికారి మరియు ఎరువుల పేద జల్లడం వంటి చేయడం వలన కూలీల ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. పంటల్లో వచ్చే తెగులను చీడను గుర్తించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఏపీ ఎస్ ఎస్ యాప్ ను వినియోగించి రైతులే తెగులను



నిర్ధారించి పురుగుమందులను పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. రాగి పంటను ప్రభుత్వమే క్వింటాకు . 4,900/- రూపాయలతో కొనుగోలు చేస్తుందని కాబట్టి రైతులు రాగి పంటను విరివిగా సాగు చేయాలని సూచించారు. వేరుశనగ విత్తు కోవడానికి ఇంకా వారం గడువు ఉందని తెలిపారు. కందులు సాగు చేసే రైతులు వరుసల మధ్య దూరం తగ్గించి మూడు లేదా నాలుగు అడుగులు పెట్టుకొని విత్తుకోవాలని సూచించారు. అనంతరం వేరుశెనగ, రాగి, మొక్కజొన్న, అదేవిధంగ్గా కంది పంటలలో తీసుకోవలసిన మేలైన యాజమాన్య పద్ధతులను రైతులకు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కౌసర్, మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ స్రవంతి, నాగలక్ష్మి, రవి మరియు రైతులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో వెలసిన కలియుగ దైవం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి వర్షాలు పడి శింగనమల



నియోజకవర్గ రైతులు పుష్కలంగా పంటలు పండించుకునేలా చూడాలని ఆ దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

## హక్కుల సాధన కోసం మాలలంతా ఐక్యంగా పోరాడుదాం

### – ఆత్మీయ సమ్మేళనంలో మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్‌కుమార్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మన హక్కులు, సమస్యలు పరిష్కారం, ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి సాధన కోసం మాలలంతా ఐక్యంగా పోరాడుదామని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు అన్నవరపు కిషోర్‌కుమర్ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురము నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో మాలల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అంతకుముందు మాలమహానాడు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి సప్తగిరి సర్కిల్ మీదుగా ఉపాధ్యాయ భవన్ వరకు మాలల ఐక్యత ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతున్న ప్రతి మాల ఉరుము, కొమ్ము కళాకారులకు ప్రభుత్వం రూ. 10 వేలు ఇవ్వాలని, ప్రత్యేక మాల కాలనీలు ఏర్పాటు చేయాలని, మాలలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మాల మహానాడు రాష్ట్ర శాశ్వత ఉపాధ్యక్షులుగా దాసరి రామమూర్తి, రాష్ట్ర అధికార ప్రతినిధిగా కెవి చలపతి ,అనంతపురం జిల్లా అధ్యక్షుని



గా జొల్లు ఓబులరాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి బాలరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా జయలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షుడిగా అరకు ఏసుపాదం, జిల్లా కమిటీ యువజన అధ్యక్షునిగా బండారు మనోజ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శిగా బిల్లా దామోదర్,అర్బన్ టౌన్ అధ్యక్షుడిగా జూటూరు మారుతిను, ప్రధాన కార్యదర్శిగా బిల్లా అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ కార్యక్రమంలో నాయకులు యాడికి సురేష్ రవికుమార్,ఇల్లూర్ రమేష్ నలుమూలల నుండి మాలలు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగలను పట్టుకున్న గ్రామస్తులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : రైతుల వ్యవసాయ బోరుబావులు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, స్టార్టర్లు, కేబుల్ వైర్లు ఎత్తుకెళ్లి రైతులకు అపార నష్టం కలిగిస్తున్న దొంగల ముఠా గురువారం మండల కేంద్రం సమీ పంలోని ఎద్దుల వాండ్లపల్లి తాండ గ్రామం వద్ద ఆరు మంది ఏపీ16 ఈ ఎన్6892 నెంబర్ గలవాహనంలో వచ్చారు. నలుగురు వ్యక్తులు కారులోనే ఉన్నారని, ఇద్దరు వ్యక్తులు ఊరి బయట గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఉన్న ప్రదేశాలను గుర్తించే పనిలో ఉన్నారని, ఇది గమనించిన గ్రామ స్తులు ఇరువురిని ప్రశ్నించడంతో పొం తన లేని సమాధా నాలు చెప్పి, అక్కడ నుంచి ఒకరు పారిపో యినట్లు మిగిలిన వ్యక్తులు కారులో ఉన్న వారిని గ్రామస్తులు అదుపులోకి తీసుకొని విచారించడంతో మీరు కూడా పొంతన లేని సమాధానాలు చెప్పారు. గ్రామంలోనీ యువకులు, గ్రామ స్తులు గుమి కూడి వారిని పట్టుకొని వివరాలు అడగడంతో నోరు మెదపలేదు. ఈ విషయం గ్రామస్తులు పోలీసులకు సమా చారం తెలియజే యడంతో పోలీసులు అక్కడ చేరుకొని గ్రామస్తులు పట్టుకున్న దొంగలను ఓబులు దేవర చెరువు పోలీస్ స్టేషన్ కు కారు పట్టు బడిన వ్యక్తులను తరలించారు. మరిన్ని వివరాలు పోలీస్ విచారణలో తేలాల్సి ఉంది.

## విద్యుత్ షాక్‌కు గురై యువకుడు మృతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఇందుకూరు గ్రామంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాకుకు గురై సాకే వెంకటేష్,( 25) అనే యువకుడు గురువారం మృతి చెందాడు. పట్టణ సీఐ శివరాముడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ఇందు కూరు గ్రామాన్ని చెందిన వెంకటేష్ గొర్రెలు, జీవనం సాగిస్తున్నాడు. గురు వారం పశువులను సమీప పొలం వద్ద వదిలి కాపలాగా ఉన్నాడని, ఆ సమ యంలో సమీప వ్యవసాయ భావించి చెందిన విద్యుత్ వైరు తెగింపు పడి ఉండడం గమనించి దానిని తొలగించడానికి ప్రయత్నిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ గురై మరణించాడున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### – సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: మతోన్మాద శక్తుల నుంచి అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పిలిపించారు.

అనంతపురం రూరల్ మండలంలో సోమల దొడ్డి దగ్గర ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ బుధవారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పోడవడానికి దేశంలో ఒక పెద్ద ప్రయత్నం జరుగుతుందన్నారు.... దేశవ్యాప్తంగా లౌకికవాదులు ప్రజాతంత్ర వాదులు కుల సంఘాల నాయకులు వామపక్ష భావజాలం కలిగిన ప్రతి ఒక్కరు కూడా ఈ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని మార్చే దాంట్లో ప్రయత్నం జరుగుతుందన్నారు.. కమ్యూనిస్టులు అంబేద్కర్ వాదులు ప్రజాతంత్ర వాదులు కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున ,రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ , సింగనమల నియోజకవర్గం కార్యదర్శి కత్తి నారాయణస్వామి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి, అనంతపురం రూరల్ మండల కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి నరేష్ ,ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ ,నాయకులు దుర్గాప్రసాద్ ,ఆనంద్, మంజునాథ్ ,చందు ,సమీర్, నరసింహులు, రామంజి పాల్గొన్నారు.

## యస్ వి కళాశాలలో ఘనంగా ప్రేమ్ చంద్ జయంతి వేడుకలు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని స్థానిక ఎస్ వి డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ప్రేమ్ చంద్ జయంతి వేడు కలు గురువారం ఘనంగా నిర్వహిం చారు. కార్యక్రమం ప్రార్థన గీతంతో ప్రారంభమైంది. ప్రేమ్ చంద్ చిత్రపటానికి కళాశాల చైర్మన్ డాక్టర్ సి సోమశేఖర్ రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. వైస్ చైర్మన్ సి చక్రధర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డా.. యన్ ఎ వి ప్రసాద్ పాల్గొన్నారు. ప్రేమ్ చంద్ ప్రపంచం గర్వించ దగ్గ గొప్ప కథ, నవలాకారుడు అని చక్రధర్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి ప్రేమ్ చంద్ రచనల్లో ప్రతిబింస్తోందని ప్రిన్సిపాల్ యన్ ప్రసాద్ తెలియజేశారు. హిందీ విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ ప్రేమ్ చంద్ రచనల్లోని సమాజములోని లోటుపాట్లను, స్త్రీలకు జరుగుతున్న అన్యాయాలను, మూఢనమ్మకాలను నిరసిస్తూ రచనలు చేశాడని ఉదాహరణతో తెలియజేశారు. ప్రేమ్ చంద్ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ. ఒ. శ్రీనాథ్ , తెలుగు విభాగ అధ్యక్షులు డా. ఇ. మురళీధర్, సంస్కృతం విభాగ అధ్యక్షులు డా. ఏ. ఆదెప్ప పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోధన , బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### – మహా ధర్నాలో దళిత గిరిజన సంఘాల నాయకులు డిమాండ్




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దళిత, గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న ఎస్సీ ఎస్సీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని జిల్లా దళిత, గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత గిరిజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నెరమెట్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈ ధర్నాలో దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ ప్రతిష్టంగా అమలు పరచాలన్నారు. ఎస్సీ ఎస్టీ బాధితులపై కౌంటర్ కేసులు నమోదు చేయకూడదని, చార్జి సీట్లు సకాలంలో కోర్టు యందు దాఖలు చేయాలని ఇటీవల జరిగిన దళిత గిరిజనుల దాడుల్లో నిందితులు రిమాండ్కు పంపాలని, సత్య సాయి జిల్లాలో జరిగిన దళిత మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వము రక్షణ కల్పిస్తూ ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, అదేవిధంగా గిరిజన యువతిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం ఎక్స్‌గ్రేషియా వెంటనే మంజూరు చేయాలని, జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ కేసుల్లో 41 సిఆర్పిసి నోటీస్ ఇవ్వకుండా చూడాలని ధర్నాలో మాట్లాడిన నాయకులు వాపోయారు . ధర్నా కార్యక్రమం అనంతరం ఎస్పీమీ కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ దళిత సంఘాలు సూచించిన అంశాలపై త్వరలోనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెరమెట్ల ఎల్లన్న, కుంట మద్ది ఓబులేష్, చిన్న పెద్దన్న,చిన్నా ఆంజనేయులు, వానాసి శీన,చెన్నకేశవులు, దాస్ గాని పల్లి కుల్లాయప్ప, బంగి ఓబుల పత్తి, ఎస్.కె తిరుపాల్, మీనుగ రామాంజనేయులు, మందల రమేష్, అక్కులప్ప , కుల్లాయి స్వామి,వెంకటరామయ్య ఎస్టి నాయకులు, బందారు కుల్లాయప్ప, పామిడి వెంకటేశులు, జై భీమ్ రామాంజ నేయులు, బందారు చంద్రశేఖర, బడికి రాజు,బాల పెద్దన్న, కేపీ రాజు ఆర్.టి.ఐ కార్యకర్త ,వసంత్ కుమార్, సుదర్శన్ మంత్రి, ఎమ్మెస్ ఆదినారాయణ, వంశీకృష్ణ, సూరి,రామాంజనేయులు, జేసీ శేఖర్, రామచంద్ర కదిరిగుంట, నర్సింలు, రాళ్లపల్లి చంద్రశేఖర్, మేస్త్రి జయప్రకాష్, రాజేష్ దున్న తిమ్మప్ప ప్రభాకర్ చెన్నై కోట,తదితరులు నాయకులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తాం.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం సహకారంతో శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి కల్పిస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ పేర్కొన్నారు. నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎంపికైన అనంతరం మాధవ్ రాయలసీమ పర్యట నలో భాగంగా సత్య సాయి జిల్లా కు ఆయన గురువారం విచ్చేశారు. శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పర్యటన నిర్వహిస్తున్నానని అందులో భాగంగా ప్రభుత్వం మరచిన సమస్యలను, నాయకులు కార్యకర్తల సమన్వయం. స్థానిక సమస్యలు గుర్తించడం కార్యవర్గ ఎంపిక పార్టీలోకి చేరికలను తదితర అంశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నామని, ముఖ్యంగా సత్య సాయి జిల్లాలో పరిశ్రమల స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి జిల్లాలలో వందల తోటల పెంపకం విరివిగా సాగుతోందని అందుకు సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రాష్ట్ర అభివృద్ధి తోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వారమైతామని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మామిడి పండ్లు విరివిగా పండుతాయని దానికి సంబంధించి మంచి రేటు వచ్చే విధంగా చర్యలు తీసుకుని దానికి సంబంధించిన పరిశ్రమలు ఏర్పాటు, ఐటీ రంగ పరంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని, ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తిని, లేపాక్షి ,పెనుకొండ, గుత్తి తరహాలో టూరిజం డెవలప్మెంట్ చేస్తామని తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా మార్పు విషయంలో ఎలాంటి హామీలు ఇవ్వలేదని, ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, జిల్లా మార్పు విషయం ప్రభుత్వం దానిపై ప్రాథమికంగా చర్చ జరిగిన అనంతరం భౌగోళిక పరిస్థితులను ఆసరాగా తీసుకొని మార్పులు చేర్పులు ఉంటాయే తప్ప ఎలాంటి నిర్ణయాలు తీసుకోరని, తెలిపారు. అంతకుమునుపే ఆర్ వి జానకి రామయ్య కళ్యాణ మండపంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు మాధవతోపాటు, మంత్రి సత్య కుమార్ యాదవ్, ఆదోని శాసనసభ్యులు పార్థసారథి, జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివ నారాయణ, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి , చంద్రమౌళి జిల్లా ఇన్చార్జి బాలకృష్ణ యాదవ్ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశి, రమణమూర్తి, రమేష్ రెడ్డి, తలుపుల గంగాధర్ ,అమర దేవేంద్ర, హరికృష్ణ గౌడ్ ,సాకే ఓబులేసు మీడియా కోఆర్డినేటర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా వసతి గృహాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం నందు కస్తూరిబ గాంధీ బాలికల విద్యాలయం టైప్ -4 వసతి గృహా న్ని కదిరి నియోజ కవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్ర సాద్ చేతులు మీదుగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల విద్య ప్రోత్సహించడానికి కస్తూరిబా టైప్ -4 బాలిక వసతి గృహాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు గాండ్లపెంట స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలో రూ 1.90 కోట్లతో నిర్మించినటువంటి కస్తూరిబా బాలికల వసతి గృహాన్ని గురువారం ప్రారంభించారు .అనంతరం ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో పాల్గొని విద్యార్థుల విద్యను కొనసాగించడానికి ప్రభుత్వం అనేక రకాల సౌకర్యాలు అందిస్తు న్నారు. చదువుకున్న మంత్రి లోకేష్ విద్యాశాఖ మంత్రిగా ఉండడంతో తోనే విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగు తోందని విద్యార్థులు బాగా చదువుకో వాలని ఉద్దేశంతోనే పిల్లలందరికీ తల్లికి వందనం అందజేస్తు న్నారు. కానీ గత ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో జగన్మోహన్ రెడ్డి విద్యార్థుల కు అన్యాయం చేశారని విమర్శించారు. బాలి కల వసతి గృహాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండ ల కన్వీనర్ సీఎం కొండయ్య ,పాఠశాల కమిటీ చైర్మన్ రెడ్డి నాయక్. ప్రధానోపా ధ్యాయుడు ప్రసాద్, ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు రహమత్ శివప్ప నాయుడు, సమగ్రశిక్ష ఏపీవో దేవరాజ్, జి సి డి ఓ సంపూర్ణ, తహశీల్దార్ బాబురావు, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి. విద్యాధికారులు కృష్ణా నాయక్, శ్రీనివా సులు, గోపాల్ నాయక్ వసతి గృహ నిర్వాకులు నిర్వా హకురాలు జోష్న, ఉపాధ్యాయులు ముంతాజ్ అలీ, సూర్య శేఖర్ రెడ్డి దొనికొండ ఆనంద్, అక్రమ్ భాష, బోర్వెల్స్ రవి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారంలో లేనప్పుడు జెండా పట్టేవాడే నిజమైన నాయకుడు

## వైకాపా సమన్వయకర్త ఎస్ఎల్ ఈరలక్కప్ప

అమరాపురం మేజర్ న్యూస్: మండల పరిధిలోని బసవనపల్లి పంచాయతీ హనుమంతనపల్లి గ్రామం నందు మరియు కే శివరం గ్రామపంచాయతీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయితీల వారీగా కమిటీ ఏర్పాటు కార్యక్రమం మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త ఎస్ ఎల్ ఈర లక్కప్ప, రాష్ట్ర వైకాపా కార్యదర్శి మధుమతి రెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ విభాగం ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతా రాజు, సంయుక్త కార్యదర్శి నాగేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కష్టపడే ప్రతి వైకాపా నాయకుడికి సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ప్రతి ఒక్కరు చిన్న పెద్దలే తేడా లేకుండా పార్టీ కోసం కష్టపడే నాయకున్ని కమిటీ ఎంపిక చేసుకొని రాబోవు రోజుల్లో పంచాయతీ పరిధిలోని అన్ని సంక్షేమ పథకాల అమలుకు క్షేత్రస్థాయిలోనే నిర్ణయాలు తీసుకుని సువర్ణ అవకాశం మీ అందరికీ కల్పిస్తామని, ఎవరో మండల్ లీడర్ లో తాలూకా లీడర్లు వచ్చి మీపై పెత్తనం చేసే అవకాశం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండదని అందుకోసమే బలంగా గ్రామస్థాయి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్లే కార్డు లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, రంగేగౌడు, ఎంపీటీసీ నారాయణగౌడ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివప్ప, సర్పంచ్ లు భాగ్యమ్మ నరసింహ మూర్తి ఈరన్న, ఎంపీటీసీ కెంచప్ప, దివాకర్, వైస్ ఎంపీపీ రంజిత్ కుమార్, నియోజకవర్గ బూత్ ఇంచార్జ్ మల్లికార్జున, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, ఆలదపల్లి పంచాయతీ కన్వీనర్ రవికుమార్, శివరం మంజునాథ్, ఉప్పరల్లి సిద్దేష్, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విరాళంపై ఎంపీపీ హర్షం



అగళి మేజర్ న్యూస్: మడకశిర పట్టణంలో కుంచిటి గ వక్కలిగలు నిర్మిస్తున్న కమ్యూనిటీ సముదాయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తనవంతుగా తన సొంత డబ్బులు రూ. 5 లక్షల రూపాయలు డబ్బులను విరాళం ఇవ్వడంపై ఒక్కలిగ కులానికి చెందిన అగళి ఎంపీపీ రేణుక కామరాజు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయనకు తెలిపారు. మడకశిర నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎమ్మెస్ రాజు రావడం మన మడకశిర నియోజకవర్గ ప్రజలు చేసుకున్న పుణ్యమని ఎంపీపీ కామరాజు అన్నారు. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే, ప్రజలకు ఏమైనా పని జరగాలంటే సొంత పార్టీ వారైనా సరే డబ్బులు డిమాండ్ చేసేవారని, అడిగినంత ఇవ్వకపోతే ఎవరు ఎక్కువ ఇస్తే వాళ్లకే పనులు చేసి పెట్టే వారని ఆరోపించారు. పేద విద్యార్థులకు ఆర్థిక స్తోమత లేక పైచదువులు చదవ లేకపోతున్నావారికి కాలేజీ ఫీజులు, ల్యాప్ టాప్ లు అందజేస్తూ నేనున్నానంటూ అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న కార్యకర్తలను సమాచారం తెలుసుకొని ఆస్పత్రికి వెళ్లి పరామర్శిస్తూ ఆర్థిక సహాయం చేస్తూ వస్తున్నారని ఎంపీపీ కామరాజ్ అన్నారు. నిరుద్యోగులకు డీఎస్సీ కోచింగ్, పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నారని అన్నారు. మడకశిర నియోజకవర్గాన్ని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తో కలిసి పనిచేస్తూ సంక్షేమము అభివృద్ధి తో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పరుగులు పెట్టిస్తున్నారని అగళి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

## - టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని టీడీపీ మండల ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్ట ణంలోని వాణి నగర్ లో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభు త్వం అధికారంలోకి రాగానే పట్టణంలో ఇంటింటికీ వెళ్లి సమస్యలను అడిగి తెలుసు కున్నామన్నారు. అందులో భాగంగా పట్టణంలో లో ఒల్టేజీతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా దాదాపు 10 కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశామ న్నారు. దీంతో ప్రతి ఇంటికీ నాణ్యమైన విద్యుత్ సక్రమంగా సరఫరా అవుతుంద న్నారు. అలాగే అత్యవసరమైన కాలనీలలో సీసీరోడ్లు, డ్రైనేజీలను నిర్మించామ న్నారు. పట్టణంలో మరిన్ని సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకులు హమాలీ గోపాల్ భార్య లక్ష్మమ్మ రోడ్డు ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స చేయించుకున్న బాధితురాలిని పరా మర్శించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ మధుసూదన్, టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, సంజీవకుమార్, మాలిక్, సోమనాథెడ్డి, రామాంజనేయులు, శివ, సురేష్రెడ్డి, మోహన్ కృష్ణ, దాదా, బాబా, నిరంజన్ తదిత రులు పాల్గొన్నారు.



# కూటమిపాలనలో ప్రజల ముఖాల్లో ఆనందపు వెలుగులు

## - వైకాపా నాయకులు ఇంకా భ్రమల్లోనే బతుకుతున్నారు



గాండ్లపెంట,మేజర్ న్యూస్: మండలంలోని కటారు పల్లి క్రాస్ గ్రామంలో గురువారం కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరిం చుకొని కటారుపల్లి క్రాస్ గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కంది కుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టినటువంటి సంక్షేమ కార్యక్రమా లను, అభివృద్ధిని సంబంధించిన కరప త్రాలను అందిస్తూ, ప్రజలకు ప్రభుత్వంలో జరిగినటువంటి మేలును వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కటారు పల్లి క్రాస్ ప్రజలు తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతు న్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన తక్షణమే స్పందించి వెంటనే బోరు వేయించాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. అదేవిధంగా గ్రామంలో స్మశాన వాటిక సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికా రులను పరిశీలించి స్మశాన వాటిక ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు. అనంతరం వితంతు పింఛన్లు మంజూరు అయిన లబ్దిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజే శారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వ ర్యంలో సమర్థవం తంగా పాలన సాగు తోందని, ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ ద్వారా రైతన్నలకు అండగా నిలిచేందుకు ఆర్థిక భరోసా కల్పిస్తు న్నారని, అదేవిధంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సదుపాయం అందు బాటులోకి వస్తుందని ఆయన తెలిపారు. వైకాపా నాయకులు ఇంకా బ్రమల్లోనే బతుకుతున్నారని, కూటమిపాలనలో ప్రజలు సంతోషంగా ఉంటే వైకాపా నాయకులు మాత్రం బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ ప్రజలను పక్కదారి పట్టించే విధంగా చేస్తున్నారని, వైకాపా నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వైకాపా నాయ కులు ఇప్పటికైనా భ్రమల్లో నుండి బయటకు రావాలని ఆయన హితవు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం కొండయ్య , ఎంపిపి గజ్జల సోమ శేఖర్ రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, సర్పంచులు శివప్ప నాయుడు, సిద్దార్థ రెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి (రాము), జనసేన మహిళ నాయకు రాలు సత్యవతి , సూర్య శేఖర్ రెడ్డి బుసనగారి, బూత్ కన్వీనర్ నరసింహు లు ,దొనికొండ ఆనంద్ , అక్రమ్ భాష, బోర్ వెల్స్ రవి, దాసిరెడ్డి, కేశవరెడ్డి, కో కన్వీనర్ రాము , వేమయ్య ,నాగరాజు ,వేణుగోపాల్ రెడ్డి, మాజీ కో ఆప్షన్ సికిందర్, ఐటీడీపీ పవన్, మోహన్ కృష్ణ తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్ జగన్ పర్యటన అంటేనే కూటమి ప్రభుత్వానికి భయం పట్టుకుంది

## - ఎక్కడికక్కడ వైసీపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేస్తున్నారు
## - కూటమి ప్రభుత్వంలో అందరి పాపాలను లెక్కిస్తున్నాం
## - వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామి రెడ్డి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎక్కడ ఏ జిల్లాలో వైఎస్ జగన్ పర్యటిస్తారు అంటేనే .. కుటుంబ ప్రభుత్వానికి భయం పట్టుకుందని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి విమర్శిం చారు. గురువారం స్థానిక వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ జగన్ ప్రజల వద్దకు వెళ్తున్నాడంటే ప్రభుత్వం భయపడిపో తోందన్నారు. వైఎస్ జగన్ ఎక్కడ పర్యటనకు వస్తున్నారన్నా జనం రాకుండా అడ్డుకుంటున్నా రన్నారు. నెల్లూరు పర్యటన సమయంలో గ్రామా ల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం.. కంచెలు వేయడం.. వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటి? ఇలాంటి పరిస్థితి గతంలో ఎన్నడూ లేదన్నారు. గతంలో చంద్రబాబు మూడు సార్లు ముఖ్యమంత్రి గా ఉన్నారని, ఇంత అధ్వానంగా ఎప్పుడూ చూడలేదనీ, అప్పుడెప్పుడో కరెంట్ చార్జీలపై ప్రజలు ఆందోళనలు చేస్తే గుర్రాలతో తొక్కించారన్నారు. వైఎస్ జగన్ పర్యటలను అడ్డుకోవడం ఎవరి తరం కాదని,దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న అతి కొద్ది మంది నాయకుల్లో ఒకరు అన్నారు.జనం నుంచి జగన్ను ఎవరూ వేరుచేయలేరన్నారు.ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు తప్పకుండా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్లు స్వతంత్రంగా పని చేయాలని, అధికార పార్టీ చెప్పుచేతల్లోకి వెళితే భవిష్యత్లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుం దన్నారు. వైసీపీని రాజకీయంగా లేకుండా చేయాలన్న కుట్రలతోనే అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు .అక్రమ కేసులు, అరెస్టులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నడూ భయపడదన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయలేక.. అవినీతితో కూరుకుపోయి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని,పరిస్థితి ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో పరిపాలన కూడా చేసుకోలేని పరిస్థితికి ప్రజలే తెస్తారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యక ర్తలు, ప్రజలకు అన్యాయం జరిగితే ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నామని, అందరి చిట్టా అందులో పెడతామని, అన్నీ కౌంట్ అవుతాయని తెలిపారు. అధికార మార్పిడి జరిగాక ఎవరికి ఎలాంటి శిక్షలు వేయాలో ప్రజాస్వామ్యబద్ధంగానే వేస్తామని తెలియజేశారు.

# అక్షర ఆంధ్ర సర్వే పత్రాలు పంపిణీ

కొత్తచెరువు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో వంద శాతంఅక్షరాస్యత సాధించడమే లక్ష్యం గా పెట్టుకున్న అక్షర ఆంధ్ర కార్యక్రమం. కొత్తచెరువు, బుక్క పట్నం మండలాల్లోని కీలక అధికారులకు సర్వే పత్రాలు పంపి ణీతో గణనీయమైన అడుగు ముందుకు వేసింది. గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అదనపు ప్రోగ్రామ్ మేనేజర్లు ఈ అధికారులు సర్వే ప్రక్రియను పర్యవే క్షించారు. కొత్తచెరువులో మొత్తం జనాభా 39,046. అక్షరాస్యత రేటు అక్షర ఆంధ్ర వంటి కార్యక్రమాల అవస రాన్ని హైలైట్ చేస్తుంది. బుక్కపట్నం మండలం లో40,149 జనాభాతో, బుక్క పట్నం సర్వే నిర్వహిం చబడే మరో కీలక ప్రాంతం, అక్షరాస్యత స్థాయిలను అంచనా వేయడం , మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తిం చడంపై దృష్టి సారి స్తుంది. అక్షర ఆంధ్ర కార్యక్రమం 2029 నాటికి ఆంధ్రప్రదేశ్ను వంద శాతం అక్షరా స్యులుగా మార్చడం లక్ష్యంగా పెట్టుకుం దన్నారు.కొత్తచెరువు, బుక్కపట్నం మండ లాల్లోని డిఆర్డిఏ ఎపిఎం లు, ఎన్ఆర్ ఇజిఎస్ ఏపిఓ లకు సర్వే ఫారంలను అడల్ట్ ఎడ్యుకేషన్ పర్యవేక్షకులు సుధాకర్, రవీంద్ర నాయుడు పంపిణీ చేయడం ద్వారా ఈ కార్యక్రమం దాని లక్ష్యాలను సాధిం చడానికి, ఈ ప్రాం తాలలో అక్షరాస్య తను ప్రోత్సహిం చడానికి ఒక ముఖ్య మైన అడుగు వేసింది.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని సన్మానించిన బార్ ఇంతియాజ్ అహ్మద్

కదిరి టౌన్, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ పుట్టపర్తి జిల్లా కు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారథ్యం కార్యక్రమం భాగంలో విచ్చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర నాయ కులు జిల్లా నాయ కులు, మండల నాయకులు, కార్య కర్తలు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్, నల్లచెరువు మండల నాయకులు జరిపిటి శంకర, వెంకటరమణ, భయ్యా రెడ్డి , సన్మానం చేయడం జరిగింది.



## చంద్రబాబు పాలనను విమర్శించే అర్హత తోపుదుర్తికి లేదు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన విధానంను విమర్శించే అర్హత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి లేదని టిడిపి ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో వైసీపీ ప్రభుత్వ హయంలో రాప్తాడు ఎమ్మెల్యేగా 2019 నుంచి 2024 వరకు నియోజవర్గానికి మీరు చేసిన అభివృద్ధిని చూసి.. 2024 ఎన్నికల్లో మీకు గుణపాఠం చెప్పారని, రాష్ట్రంలో 11 సీట్లు ఇచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో భూమి పూజలు తప్ప.. అభివృద్ధి చేసింది శూన్యమని, సొంత గ్రామానికి రోడ్డు వేయించుకోలేని ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రాష్ట్రంలో చరిత్రకెక్కారని విమర్శించారు.

## అంబేద్కర్ గురుకులాల్లో ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంకు డైరెక్ట్ అడ్మిషన్లు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో ఇంటర్మిడియెట్ ప్రథమ సంవత్సరంలో మెరిట్ లిస్ట్, కౌన్సిలింగ్ సీట్ల భర్తీ పూర్తి అయిన తరువాత మిగిలిన సీట్లకు ఆయా పాఠశాలల్లో ఖాళీ సీట్లకు విద్యార్థులకు డైరెక్ట్ అడ్మిషన్లు చేస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరం రెగ్యులర్ గా గాని సప్లిమెంటరీ ఫలితాలలో పాస్ అయిన విద్యార్థ్య అర్హులు అని తెలిపారు, బాలికలకు ఉరవకొండ కళాశాలలో ఎంఈసికి ఎస్‌సీ-18, ఎస్టి-2, ఓసీ -1, సిఈసి ఎస్సీ-1, ఎస్టి-1, ఓసీ-1, బ్రహ్మసముద్రం కళాశాలలో హెచ్‌ఈసికి ఎస్సీ-9, ఎస్టి-1, ఓసీ-1, సి ఈసి ఎస్సీ-6, నల్లమడ కళాశాలలోని ఈస్ 5- ఎసిసి-39, ఎస్టి-3, ఓసీ -1, బాలురకు కాణేకల్ కళాశాలలో బైపిసిలో బిసి-2, ఎస్సీ-1 కాళసముద్రం కళాశాలలో యంపిసి- ఎస్-1, బైపిసిలో- బిసి -2, ఎస్సి-2 ఖాళీలు కలవని సీట్లు అర్హులైన విద్యార్థులు ఆయా కళాశాలలో డైరెక్ట్ గా తగిన సర్టిఫికెట్స్ తో వెళ్లి అడ్మిషన్ పొందాలని తెలిపారు. బాలురకు బి పప్పూరు ఐఐటి నీట్ కళాశాలలో ఖాళీ వున్న బైపిసి లో- ఎస్సీ-2 సీట్లకు ఎవరైనా 2024-25 సంవత్సరం రెగ్యులర్ గా గాని సప్లిమెంటరీ ఫలితాలలో 400 మార్కులకు పైన సాధించిన విద్యార్థులు అర్హులని జిల్లా సమన్వయ అధికారి కె.జయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కౌన్సెలింగ్ మెరిట్ ద్వారా మాత్రమే సీట్లను భర్తీ చేస్తారని, విద్యార్థుల తల్లితండ్రులు ఎవరూ మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా సమన్వయ అధికారి కె.జయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు.

## కూడేరు జడ్పీహెచ్‌ఎస్ స్కూల్‌లో పదవి విరమణ

### - హాజరైన సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ

కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నందు గురువారం రోజున ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సిపిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ వెంకట శివయ్య చారి సెకండ్ గ్రేట్ టీచరుగా 20 సంవత్సరాలు, ప్రాథమిక పాఠశాలలో 9 సంవత్సరాలు దాదాపుగా 30 సంవత్సరాలగా సుదీర్ఘంగా ప్రాథమిక స్థాయిలో విద్యార్థి విద్యార్థినీలకు ఉత్తమ విద్య బోధన అందించి కూడేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రావడం జరిగింది. ఉపాధ్యాయులుగా పదవి కాలం పూర్తి కావడంతో పదవి విరమణ కార్యక్రమానికి వెంకట శివయ్య చారి ఆహ్వానం మేరకు సన్మాన కార్యక్రమానికి రావడం జరిగింది. అధ్యాపకులు వెంకట శివయ్య చారి నాకు చిన్ననాటి నుండి చాలా స్నేహితుడిని ఆయన విద్యార్థి దశ నుండి ఉత్తమ విద్య నైపుణ్యత విలువల కలవాడని పదవి విరమణ సందర్భంగా ఆయన ప్రశాంతతను కోరుతూ ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని సిబిఐ మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ ఆకాంక్షించారు. అనంతరం జడ్.పి.హెచ్.ఎస్ పనిచేస్తు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు వెంకట శివయ్య చారి కి శాలవా ను కప్పి అభినందించారు. వెంకట శివయ్య పదవి విరమణ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, టీచర్లు విద్యార్థి విద్యార్థినీలు పదవి విరమణ వీడ్కోలను తెలియజేశారు.



# భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న మోడీని గద్దె దింపుదాం

### - ట్రంప్‌కు దాసోహమై దేశ ప్రతిష్టతను దిగజారుస్తు నోరుమెదపని మోదీ
### - చంద్రబాబు అధికారంలోకి వస్తే ప్రజలను పట్టించుకోడు
### - రాప్తాడు నియోజకవర్గ సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటున్న ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు ప్రజలందరు మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గ సిపిఐ 6వ మహాసభలు నియోజకవర్గ కార్యదర్శి పి. రామకృష్ణ అధ్యక్షతన కందుకూరు గ్రామంలో జరిగాయి. మహాసభ ప్రారంభానికి జరిగిన మహా ప్రదర్శన గ్రామ ప్రజలను బాగా ఆకట్టుకుంది. ఈ మహా సభకు ముఖ్య అతిథిగా కె.రామకృష్ణ హాజరై మాట్లాడుతూ వందేళ్ల కిందట దేశంలో బ్రిటిష్ సామ్రాజ్యం రాజ్యమేలుతున్న సందర్భంలో వారికి వ్యతిరేకంగా భారత కమ్యూనిస్టు పార్టీ, జాతీయ కాంగ్రెస్ ఈ రెండు పార్టీలే ఉద్యమం చేసి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టాయని గుర్తు చేశారు. ఇటీవల పాకిస్తాన్ కు ఇండియాకు జరిగిన యుద్ధాన్ని తామే ఆపినట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటిస్తే కనీసం దాన్ని దేశ ప్రధాని మోడీ ఖండించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ట్రంప్ దేశాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో ప్రపంచ దేశాల్లో భారతదేశం మర్యాద దిగజారిందని ఆవేదన చెందారు. భారత దేశంలో పేదరికం, ధరల పెరుగుదల , అవినీతి రాజ్యమేలుతుంటే మోడీ అవేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని. దేశంలో 55 శాతం రైతులు తమ ఆస్తులను బ్యాంకుల్లో, సొసైటీలో తాకట్టు పెట్టి అప్పులు చేసుకున్నారని వారందరూ గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యల బాటపడుతున్నారన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఢిల్లీకి వెళ్తున్న చంద్రబాబు రైతులను ఆదుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఒక్క రాగి పైసా కూడా తేలేదన్నారు. రైతులకు ప్రకటించిన రూ.20వేలు ఆర్థిక సహాయం ఇంతవరకు అందించలేదని రైతులను బిక్షాగాలుగా మారుస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల పక్షాన సమస్యలను ప్రశ్నిస్తారని, అధికారంలోకి వస్తే ప్రజలను పట్టించుకోడని. విమర్శించారు. సింగపూర్ అంటూ పర్యటనలు చేస్తూ అభివృద్ధిని సాకుగా చూపి రాష్ట్ర బాగోగులు గాలికి వదిలేసారని ఆరోపించారు. కర్నూలు అనంతపురం, చిత్తూరు కడప జిల్లాలో పండుతున్న టమోటా , మామిడి వాణిజ్య పంటలకు గిట్టుబాటు ధరలు లేక అల్లాడిపోతుంటే పట్టనట్లు వ్యవహరిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. విజయవాడలో కోట్ల విలువైన ఆర్టీసీ స్థలాలను లులు కంపెనీకి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. అమరావతిలో 54 వేల ఎకరాలు చంద్రబాబు తన దగ్గర ఉంచుకున్నప్పటికీ ఇంకా భూదాహం తగ్గలేదని 40వేల ఎకరాలు కావాలని ప్రకటన చేస్తున్నడం హాస్యాస్పదమన్నారు. 5 వేల ఎకరాల్లో విమానాశ్రయం, 15 ఎకరాలతో రైల్వే స్టేషన్ నిర్మిస్తానని చంద్రబాబు ప్రకటించడాన్ని వ్యతిరేకించాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు సాగునీరు తాగునీరు కోసం భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. కుడికాలువ, హంద్రీనీవా ద్వారా రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు సాగునీళ్లు ఇవ్వడానికి అవకాశం ఉందని దీనికోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా ఈ విషయములో రైతాంగ సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జగదీష్ సూచించారు. ఈ మహాసభలో జిల్లా కార్యదర్శి సి. జాఫర్, సహాయ కార్యదర్శిలు పాళ్యం నారాయణస్వామి, చిరుతల మల్లికార్జునలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు జె. రాజారెడ్డి, ఎన్.శ్రీరాములు, బి. కేశవరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు,మండలాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పౌరసత్వ చట్ట సవరణను వ్యతిరేకించండి

### -సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.రాంభూపాల్



అనంతపురము రూలర్ మేజర్ న్యూస్ : బీహార్ రాష్ట్రంలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఎన్నికల పార్లమెంట్ ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర ప్రమాదం అవుతుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మానవ హక్కుల వేదిక నాయకులు ఏ .చంద్రశేఖర్. విమర్శించారు. సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్జీవో భవన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాంభూపాల్, చంద్రశేఖర్‌లు హాజరై మాట్లాడారు. పౌరుల ఓటు హక్కును ప్రశ్నించే నిబంధనలు ఇందులో ఉన్నాయని, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగ వ్యవస్థ ఎన్నికల సంఘం, కాని హెూంశాక మంత్రి ఆదేశాలతో ఓటర్ లిస్టులను మార్చేసి లక్షలాది మందికి ఓటు హక్కు నిరాకరించి బిజెపికి రాజకీయ లబ్ధి చేకూర్చాలన్న పథకమని విమర్శించారు. రెండు నెలల్లో ఎన్నికల జరగబోతున్న బీహార్‌లో ఈ ప్రత్యేక సునిసిత అంశాన్ని తీసుకుని ఆ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం ఈ విధానాన్ని అమలు చేయడం బిజెపి, ఆర్ఎస్ఎస్ మతతత్వ ఎజెండా అమలులో కీలక పరిణామం అని పేర్కొన్నారు. ఈ ఎస్ ఐ ఆర్ బీహార్ కు మాత్రమే కాదు దేశమంతా అమలు చేస్తామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించడం దారుణం అన్నారు. ఓటరు నమోదుకు పౌరసత్వంతో ముడి పెట్టరాదని తెలుగుదేశం తమ ఆందోళనను ఎన్నికల సంఘం ముందు వ్యక్తం చేసిందని ఈ విషయంలో వైసిపి బిజెపిని బలపరిచే వైఖరి తీసుకోవడం తీవ్రమైన అన్యాయమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి. రామి రెడ్డి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు సతీష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, వెంకటనారాయణ, ఇర్ఫాన్,వలీ, మసూద్ నగర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు, కేజీబీవీ పాఠశాలలను సందర్శించిన డీఈవో ప్రసాద్ బాబు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు గురువారం అనంతపురం పొట్టి శ్రీరాములు పాఠశాలను, కస్తూరిబా గాంధీ హై స్కూల్ ను సందర్శించారు. పదో తరగతి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పలు అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుంచే పదవ తరగతి పరీక్షలకు ప్రణాళిక బద్ధంగా అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించవచ్చని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు.





## లేఅవుట్ల క్రమబద్ధీకరణ సవరణలపై అహుడ చైర్మన్ టీసీ వరుణ్ సమీక్ష..

**- ప్రభుత్వ ప్రతిపాదనలను సద్వినియోగం చేసుకోవాలని సూచన..**

**- ఆలస్యం చేస్తే భవిష్యత్తులో అనధికార లేఔట్లలో భవన నిర్మాణ అనుమతులు పొందే అవకాశం ఉండదని స్పష్టీకరణ..**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జులై 27 జీవో నెంబర్ 134 ద్వారా రాష్ట్రంలో అనుమతి లేని లేఅవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణ నిబంధనలు 2020కు సవరణలు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ సవరణలకు సంబంధించి అహుడ చైర్మన్ టి సి వరుణ్ స్థానిక అహుడా కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ.. లేఅవుట్లు నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఆదాయ నష్టం జరుగుతోందని, ప్రజలకు భవన అనుమతులు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రభుత్వం వారికి అందిన నివేదికల మేరకు ఎల్ ఆర్ ఎస్ స్కీం కట్-ఆఫ్ తేదీని 30-06-2025 వరకు పొడిగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలించి ఆమోదించారని, ఈ అవకాశం ఈ ఒక్కసారి మాత్రమే కావునప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. నూతన ఎల్ఆర్ఎస్ నిబంధనలు, 2020 సవరణల ప్రకారం, ఎల్ఆర్ఎస్ అర్హత పొందాలంటే అనధికార లేఅవుట్లో 30.06.2025 కి ముందు ప్లాట్ల రిజిస్ట్రేషన్ (సేల్ డీడ్ లేదా టైటిల్ డీడ్ రూపంలో) అయి ఉండాలి, కనీసం ఒక ప్లాట్ అయినా 30.06.2025కి ముందే అమ్మకం జరిగి ఉండాలి. అలాగే ఈ సవరణ నిబంధనలు అమలులోకి వచ్చిన తేదీ నుండి 90 రోజుల్లోపుగా, అనుమతిలేని లేఅవుట్లో ప్లాట్ కలిగిన ప్రతి యజమాని తప్పనిసరిగా ప్లాట్/లేఅవుట్ నియమితీకరణ కోసం దరఖాస్తు చేయాలి అని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆహుడా పరిధిలోని అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని, లేఔట్ రూల్స్ కి విరుద్ధంగా ప్రజలని వెంచర్లు వేస్తూమభ్యపెడుతూ కనీస సౌకర్యాలు కల్పించని లేఔట్ డెవలపర్ లను ఉపేక్షించబోమని చెప్పారు. . ఈ సమావేశంలో ఆహుడా ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, ఈ ఈ దుష్యంత్, జేపిఓహరీష్ చౌదరి, డి ఈ ఈ లు రేవంత్, సరస్వతి పాల్గొన్నారు.

## భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్న అల్లుడిపై కేసు నమోదు

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని రహమత్ నగర్ పదవ క్లాసులో నివాసం ఉంటున్న చాకలి చంటి తన భార్యను అదనపు కట్నం కోసం గత కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు .తన భార్యని తీవ్రస్థాయిలో, కొట్టడంతో తన అత్త, అడ్డు రావడంతో చంటి తన అత్తను భార్యను ఇద్దరినీ చితకబాడాడు అల్లుడు చంటి. భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన రెండో పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి విచారణ కొనసాగిస్తున్నట్లు తెలియజేశారు.

## 2వ బళ్లారి రాఘవ పురస్కారాలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు లలిత కళాపరిషత్ లో ఈనెల 2వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు బళ్లారి రాఘవ 145వ జయంతిని పురస్కరించుకుని కళాకారులకు బళ్లారి రాఘవ పురస్కారాలు అందజేస్తున్నట్లు లలిత కళా పరిషత్ కార్యదర్శి పద్మజ తెలిపారు. కార్యక్రమానికి ఎల్కెపి ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ అధ్యక్షత వహిస్తారని, ముఖ్య అతిథి జిల్లా ఎస్పీ జగదీష్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డు గ్రహీతలు రామలింగేశ్వరరావు, భూపతి ధర్మారావు, జిల్లా అవార్డు గ్రహీతలు వాల్మీకి కుళ్లాయప్ప, మల్లెల జయరాం లకు ఈ పురస్కారాలు ప్రధానం చేయబడుతుందన్నారు. అనంతరం గోవు మా లచ్చిమి సాంఘిక నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. కళాకారులందరూ ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని ఎల్ కె పి కార్యదర్శి పద్మజ కోరారు'

## వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు...

**- జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**




పుట్టపర్తి. మేజర్ న్యూస్: వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ,సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గారి అధ్యక్షతన తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007 తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా స్థాయి సీనియర్ సిటిజెన్ కమిటీ సమావేశం మరియు జిల్లా అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ వయోవృద్ధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.ఈ చట్టం ద్వారా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్లు తమ సందేహాలను వృద్ధులకు కావాల్సిన కనీస అవసరాల గురించి సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లప్ప సీనియర్ అడ్వొకేట్ మాట్లాడుతూ "తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం, 2007" పై అవగాహన కల్పిస్తూ సెక్షన్ 23 ప్రకారం తల్లిదండ్రులు ఇచ్చినటువంటి ఆస్తిని తిరిగి తీసుకోనవచ్చు 3 నెలల జైలు శిక్ష ,5 వేలు జరిమానా కూడా విధించబడుతుందని తెలియజేశారు.

## వైభవంగా శ్రీలక్ష్మీ నరసింహస్వామి విగ్రహ ప్రాణప్రతిష్ట



పరిగి మేజర్ న్యూస్: ఊటకూరు గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం నూతనంగా నిర్మించి స్వామివారికి వేదమంత్రాల ఉచ్ఛ రణలతో ప్రాణప్రతిష్ట చేశారు. మూడు రోజులు పూజలో భాగంగా మొదటి రోజు అఖండ దీపారాధన, గంగపూజ, దీప పూజ, సభ వందనం, గణపతి పూజ, స్వస్తి వాచనం, రక్త బంధనం, కళ శసాపన, నవగ్రహ దేవతా ఆహ్వానముజప పారాయణములు, జల క్షీరాధన వాసములు, మంగళ హారతి. రెండవ రోజు ప్రాత:కాలపూజ, ప్రాత: దీక్షహెూ మము, నవగ్రహ సుబ్రహ్మణ్య రుద్రహెూమములు, నేత్రోన్మాలనము, ప్రదోష పూజ, సాయం దీక్ష హెూమం, పారా యణము, ధాన్య, శయ్య, పుష్ప, పలవస్రావాసనము, యంత్రస్థాపన, పూర్వక విగ్రహ ప్రతిష్టాపన. మూడవరోజు గురువారం స్వామివారి ప్రాణప్రతిష్టాపన, ప్రాతః కాలపూజ, దీక్ష హెూమము, తత్వాన్యాస, జీవన్యాస హెూమం, మహా పూర్ణహుతి, కుష్మాండా, అష్టభిలా, దేనుదర్శనము, అభిషేకము, కళశ ఉద్వాసన, విగ్రహాలంకారం, మహాపూజ, మంత్రపుష్పం, మహాని వేదన, మహా మంగళహారతి కార్యక్రమాలతో వేదమంత్రాల ఉచ్ఛరణ లతో స్వామివారికి పూజలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున జ్యోతులతో ఊరేగింపుగా వచ్చి స్వామివారికి పాత్రులయ్యారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారి ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కలిగింది. ని స్వామివారిని గ్రామంలోని వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో సిసి కెమెరాలు క్రియాశీలక పాత్ర : ఎస్పీ వి.రత్న

**- కదిరిలో కమాండ్ కంట్రోల్ రూమ్.. మహిళ రక్షణ విభాగంలో ప్రారంభించిన జిల్లా ఎస్పీ , ఎమ్మెల్యే కందికుంట**

**- కదిరి పట్టణ రూపు రేఖలు మారబోతున్నాయి ... ఎమ్మెల్యే కందికుంట**

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో నేరాలు అదుపు చేయ డములోనూ, నేర స్థలను కనిపెట్టడం లో సీసీ కెమెరాలు వినియోగం ఎంతో అవసరమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న పేర్కొన్నారు. గురువారం కదిరి పట్టణంలోని టౌన్ సర్కిల్ పోలీస్ స్టేషన్ నందు కదిరి డిఎస్పి శివన్నారాయణ స్వామి ఆధ్వర్యంలో పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ రూమ్ తో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు , మహిళ రక్షణ విభాగాన్ని జిల్లా ఎస్పీ వి. రత్న, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారం భించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు కోసం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ గారు రూ. 43 లక్షల సహా యాన్ని సహకరిం చడంతో పాటు నిఘా నేత్రాలు సీసీ కెమె రాలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి వితరణ చేసిన కదిరి పట్టణ వాసులను ఈ సంద ర్భంగా శాలువాతో సత్కరించి అభినం దించారు. సందర్భంగా అని ఏర్పాటు చేసిన సమావేశంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ కదిరి పట్టణంలో ఆచారాలు, సాంప్రదాయాలను అర్థం చేసుకొని బాగా పనిచేయాలని, నేరాల నియంత్రణ కోసం కమాండ్ కంట్రోల్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం, కదిరి పట్టణంలో నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. కదిరి నియోజకవర్గం జిల్లాలో అత్యంత స్థాయిలో ఉండే విధంగా అందరూ కలిసి పనిచేయాలని, ఈ ప్రాంత నికి పోలీసులు బాగా పనిచేసే మంచి ఫలితాలు తీసుకు రావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. నేరాల నియంత్రణకు అడ్డుకట్ట వేయడం కోసం చొరవ తీసుకొని దాతలు గాలివేటి కృష్ణమోహన్ నాయుడు, ఈసన్ ఇన్ఫ్రా టెక్ సాకారంతో 43 లక్షల రూపాయల విలువచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వం లో ఎస్పీ ఆధ్వర్యంలో వినాయక చవితి నిమజ్జనం కోసం కృషి చేశామని కదిరి ప్రజలు పక్కవారితో కష్టాలు వచ్చిన తమ వంతు బాధ్యతగా సహకారం అందిస్తారన్నారు. నడిపించడం అధికారుల బాధ్యత లో కీలకమని ప్రజల కోసం పోలీసు అధికారులు కుటుంబాలను సైతం వదిలి నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధి గా మాపైన ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కదిరి పట్టణంలో సీసీ కెమెరాలతో పాటు, మహిళ రక్షణ విభాగం కోసమే కాకుండా రానున్న రోజుల్లో కదిరి పట్టణ రూపురేఖలు మారుతున్నాయని, పట్టణ ప్రజలు సుఖవంతమైన ఆరోగ్యవంతములుగా ఉండాలన్న ఆకాంక్షతో మౌలిక వసతులు కల్పనకు పెద్ద ఎత్తున చర్యలు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లా డుతూ కదిరి పట్టణ ప్రాం తంలో ముఖ్య మైన కూడలిలో, విద్యాలయాలు, ప్రార్థన మందిరాలు, జన సంచారము గల అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చి ప్రజలకు మరింత రక్షణ కల్పించే విధంగా చర్యలు చేపడుతు న్నామన్నారు. ఐదు సబ్ డివిజన్లతో 16, బోర్డర్ పోలీస్ స్టేషన్ లు ఉన్న అతి పెద్ద జిల్లా అని, జిల్లా వ్యాప్తంగా 3,500 సీసీ కెమెరాలు అమర్చా లని టార్గెట్లు పెట్టు కున్నమని ఇప్పటికే మూడు వేల సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. శాంతి భద్రతలు దృష్టిలో ఉంచుకొని



సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడము జరిగిందన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిత్యం వీటిని పోలీసులు పర్యేక్షిస్తా రని ఎస్పీ తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేర ప్రవృత్తి గల వారిపై నిఘా పెట్ట వచ్చు, నేరాలను నియంత్రించవచ్చు, అలాగే నేరాలను ఛేదించుటకు, ప్రజల భద్రతకు, శాంతిభద్రత పరిరక్షణలోను అలాగే నేరస్తులను పట్టుకో వడంలో సీసీ కెమెరాలు చాలా ఉపయోగపడుతాయన్నారు. అదే విధంగా మహిళల భద్రత కోసం మహిళ రక్షణ విభాగాన్ని ఏర్పాటు చేసి ఒక మహిళ యస్ఐని కూడా నియమించడం జరి గిందని, ముఖ్యంగా మహిళలు చిన్నా రులు పై జరిగే నేరాలు నియంత్రణ కోసం నిరంతరం ఈ మహిళా రక్షణ విభాగం అందుబా టులో ఉంటుం దన్నారు. ఈ కార్య క్రమంలో , డిఎస్పి శివ నారా యణ స్వామి, మాజీ ఎమ్మెల్యే



పార్థసారథి, ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ దిల్షాదున్ని సా, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, సిఐలు నారాయణరెడ్డి, నిరంజన్ రెడ్డి, నాగేంద్ర, ఎస్ఐలు, పట్టణ ప్రముఖులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డగోలు నిర్ణయాలతో అభాసుపాలు..

**ఎంఈఓ ఖాళీ పోస్టుల నియామకం తీరు పట్ల ఉపాధ్యాయ సంఘాల ఆగ్రహం**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో విద్యారంగంలో తీసుకున్న నిర్ణ యాలు ఉపాధ్యాయులపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం లో విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ నియమితులు కావడంతో ఉపాధ్యాయ లోకం ఆయనపై గంపెడు ఆశలు పెట్టుకుంది. అయితే ఏముంది ఫలితం.. గత ప్రభుత్వం లో మా దిరే అధికారుల అడ్డగోలు నిర్ణయా లతో కూటమి ప్రభుత్వం అభాసు పాలవుతోందని ఉపాధ్యాయ వర్గాలు కోడైకొస్తున్నాయి. అందుకు ఊతమిచ్చే విధంగా తాజాగా ప్రభుత్వం ఎంఈఓల నియామకం ఉండడం గమనార్హం. ప్రభుత్వ యాజమాన్యంలోని హెడ్మాస్టర్లకు బదులు స్కూల్ అసిస్టెంట్ లకు అవకాశం ఇవ్వడం పట్ల గుర్రంటున్నారు. ఎంఈఓ వ్యవస్థని విలువలు లేకుండా ఎలా పడితే అలా ఇన్చార్జిలను నియమించడం ముమ్మాటికీ అన్యాయమే అని ఉపాధ్యాయ సంఘాలు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నాయి.

## ప్రభుత్వ నిర్ణయం తీవ్ర అభ్యంతరకరం..

**గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్**



ఖాళీగా ఉన్న ఎంఈఓ 1 స్థానానికి ఎఫ్ఎసి ఇన్చార్జిలు గా ప్రభుత్వ యాజమాన్యం లోని హెడ్మాస్టర్లకు మాత్రమే కాకుండా స్కూల్ అసిస్టెంట్స్ తో కూడా భర్తీ చేయడానికి భర్తీ చేసే విషయంలో ఉపాధ్యాయ సంఘాల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా ఇవాళ ఎఫ్ఎసి ఇన్చార్జీలను నియమించడం తీవ్ర అభ్యంతరకరం. న్యాయపరంగా ఎటువంటి స్పష్టమైన ఉత్తర్వులు లేకపోయినప్పటికీ విద్యాశాఖ ఉన్నతాధికారులు ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం సర్వీస్ రూల్స్ కు గండి కొట్టడమే అని రవీంద్రనాథ్ అన్నారు.

## ఎంఈఓ 1, ఎంఈఓ 2 నియామకం విషయంలో పునః సమీక్షించాలి..

**ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ రాయల్, సిరాజుద్దీన్..**



ఎంఈఓ 1, ఎంఈఓ 2 నియామకం విషయంలో పునః సమీక్ష జరిపి జిల్లా పరిషత్ మేనేజ్మెంట్, ప్రభుత్వ మేనేజ్మెంట్ ఇరువురికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపాలి. అంతే కాకుండా అనేకానేక సమస్యలు సృష్టించే వాతావరణం నుంచి స్నేహ పూర్వక వాతావరణంలో దీర్ఘ కాలం అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక , ఆర్థికేతర సమస్యల్ని ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి పరిష్కారం చూపకపోతే వెంటనే ఆందోళన బాట పడుతామని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వెంకటేష్ రాయల్ సిరాజుద్దీన్ హెచ్చరించారు.

## హెచ్ఎం లను పరిగణలోకి తీసుకోకపోవడం అన్యాయం..

**పిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి..**



ఖాళీగా ఉన్న ఎంఈఓ 1 పోస్టులను ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలతోనే కాకుండా ప్రభుత్వ, పంచాయతీ రాజ్ హెచ్ఎంల ఉమ్మడి సీనియారిటీ ద్వారా భర్తీ చేయాలి. ఉమ్మడి సర్వీస్ రూల్స్ పై కోర్టు కేసు తీర్పు వచ్చేవరకు రెండు విభాగాలకు చెందిన వారిని పరిగణలోకి తీసుకోవాలి. జీవో 154 ప్రకారం ఎంఈఓ 1 పోస్టులు కేవలం 13 మాత్రమేనని, మిగిలిన 666 పోస్టులను ఎంఈఓ 1 గా పరిగణిస్తూ పంచాయతీరాజ్ యాజమాన్యంలోని సీనియర్ హెచ్ఎం లను పరిగణ లోకి తీసుకోకపోవడం అన్యాయమని ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.

## ఉమ్మడి సీనియార్టీ ప్రకారం ఎంఈఓ 1 లను నియమించాలి..

**ఎస్ఏఏ ఏపి రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్**



ఉమ్మడి సీనియార్టీ ప్రకారం ఎంఈఓ 1 లను నియమించాలి. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ ఏ ఏ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ జిల్లా అధ్యక్షులు శివశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమూర్తి డిమాండ్ చేశారు.

## ఉమ్మడి సర్వీస్ రూల్స్ కు విఘాతం..

**ఆపాస్ జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి ప్రధాన కార్యదర్శి ఎర్రి స్వామి..**

రాష్ట్రవ్యాప్తంగా మండల విద్యాశాఖ అధికారి ఖాళీలకు ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కేటాయించడం పట్ల ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తీవ్ర నిరసన వ్యక్తం తెలిపింది. ఆగస్టు 1 నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయులందరూ నిరసన కార్యక్రమం లో పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘము ( ఆపస్ ) అనంతపురం జిల్లా అధ్యక్షురాలు కళ్యాణి, జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి కోరారు.





## పేదల బతుకుల్లో మార్పు తీసుకొచ్చే ప్రయత్నం

### లత్తవరంలో బంగారు కుటుంబాల ఎంపికకు గ్రామసభ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పేదల బతుకుల్లో మార్పు తీసుకొచ్చే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం పీ4 అనే గొప్ప కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోందని ఎంపీడీవో రవి ప్రసాద్, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప తెలిపారు. గురువారం మండలంలోని లత్తవరంలో బంగారు కుటుంబాల ఎంపికకు పంచాయతీ కార్యదర్శులు రాఘవేంద్ర, శోభన్ బాబు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిప్రసాద్ పీ4 కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని గ్రామస్తులకు వివరించారు. ఆర్థికంగా పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన తోడ్పాటు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గుర్తు చేశారు. ఉన్నత స్థాయిలో ఉన్న మార్గదర్శులను గుర్తించి వారి సహకారంతో నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. పేదరికం నిర్మూలించేందుకు ఉన్నత స్థాయి కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎంపికైన బంగారు కుటుంబాలకు అవసరమైన చేయూత అందించి వారి బతుకుల్లో మార్పు తీసుకొచ్చేందుకు తమ వంతు కృషి చేయాలని ఎంపీడీవో రవి ప్రసాద్ కోరారు. గ్రామంలో ఎంపికైన పేద కుటుంబాల వివరాలను చదివి వినిపించారు. ప్రకటించిన జాబితాలో కొంతమందిని బంగారు కుటుంబాలుగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అట్టడుగు వర్గాల వారు ఆసుపత్రి పాలై ఆర్థికంగా చితికిన బతుకులకు పునఃప్రాణం సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో 18వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 18వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కుల విలువ రూ.9,78,221లు 24మంది నిరుపేద లబ్ధిదారులకు అందించడం జరుగుతుంది. ఆంధ్ర రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇవ్వనంత ప్రాధాన్యత మన గుంతకల్లు నియోజకవర్గం నారా చంద్రబాబునాయుడు ఇవ్వడం జరిగింది. రూ.2,15,00,000లు ఇవ్వడం జరిగింది. సుపరిపాలన పర్యటనలో ఏ గ్రామానికి వెళ్ళిన ఏ వార్డులో వెళ్లిన అవ్వ తాతలు ఒకటే మాట అంటున్నారు. ఒకటవ తారీఖు రాగానే నెల జీతం లాగా 4000 రూపాయలు పించను, ఉచిత గ్యాస్, మూడు పూటల 15 రూపాయలకే అన్నా క్యాంటీన్లో భోజనం నింపుతున్న నారా చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని అంటున్నారు. అలాగే సూపర్ సిక్స్ పథకంలో ఒకటి అయినా తల్లికి వందనంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విభిన్న ఆలోచనలతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.13000లు చొప్పున అందుతుందని, నేడు హంద్రీనివా కాల్వ పరిమాణాన్ని పెంచి 1100 నుంచి 2600 క్యూసిక్కుల నీరు రైతుల అందుబాటులోకి తెచ్చి అనంతపురం జిల్లాను సస్యశ్యామలంగా చేశారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మాన సభ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హనిమిరెడ్డి పల్లి ప్రాథమికోన్నత పాఠశాల నందు సుదీర్ఘకాలం పనిచేసి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గాయత్రి, బాల హరినాథ్ బాబు, భారతి, నల్లపురెడ్డి, రేణుక, హారిక లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం కలిసి ఉపాధ్యాయులకు పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తహసిల్దార్ పదవీ విరమణ సన్మానం



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కుందుర్పి తహసిల్దార్ ఎస్పీ శ్రీనివాసులు పదవీ విరమణ కార్యక్రమాన్ని గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం కాలంగా తహసిల్దారుగా విధులు నిర్వహిస్తూ తన ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాసులు పదవి విరమణ కార్యక్రమాన్ని స్థానిక రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం రెవిన్యూ డివిజనల్ అధికారి వసంత బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన తహసిల్దార్ దంపతులను ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మండలానికి అందించిన సేవలను కొనియాడారు. శెట్టూరు, బ్రహ్మసముద్రం, కంబదూరు తహసిల్దార్లు వాణిశ్రీ ఈశ్వరమ్మ బాలకిషన్లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ తిప్పేస్వామి విఆర్వోలు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# సిడిపిఓపై చర్యలు తీసుకోండి

## తాడిపత్రి సిఐకు ఫిర్యాదు చేసిన నేటి దినపత్రిక సూర్య విలేఖరి

### - కథనాలు రాస్తే బెదిరింపుల

### - పరుష పదజాలంతో దూషించిన సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున డిమాండ్

అనంతపురం, మేజర్ న్యూస్ : తాడిపత్రి స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలతో జిల్లా ఉన్నతాధికారులను హెచ్చరికలు అందిస్తోంది. ఈ నేపథ్యంలో సదరు నేటి దినపత్రిక సూర్య తాడిపత్రి విలేఖరి పుల్లయ్య పై తాడపత్రి సిడిపిఓ పరుష పదజాలంతో చెప్పలేని భాషతో మాట్లాడుతూ తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. శ్రీ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలు పౌష్టిక ఆహారం తప్పుదోవ పట్టించే అనేక అంశాలను ప్రజల ముందుకు అదే విధంగా ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళుతున్న వైనంపై ఆమె సదరు విలేఖరి పై తీవ్రంగా పదాలు వాడుతూ దూషించారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సదరు తాడిపత్రి ఇంచార్జ్ పుల్లయ్య పట్టణంలోని సీఐ సాయి ప్రసాద్ కు గురువారం రాత్రి ఫిర్యాదు చేశారు. తనను బెదిరింపులకు గురి చేస్తోందని జరుగుతున్న అవినీతి అక్రమాలపై కథనాలు రాస్తుంటే వాటిని ఖండించకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తుందని ఆమెపై తీవ్రమైన కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఆమెను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలియజేశారు. అదేవిధంగా ఈ అంశానికి సంబంధించి వివిధ జర్నలిస్టు సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.



# మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మహర్షి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టి తన భక్తిని చాటుకున్నారు. గురువారం గుమ్మగట్ట మండలం పులకుంట గ్రామంలో స్థానిక వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం కమిటీ సభ్యులు మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు, ఆ సామాజిక వర్గం పెద్దలు, యువకుల పిలుపుమేరకు  వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులుగా ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, సభ్యులతో కలిసి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహంకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ గ్రామ వాల్మీకి సంఘం కమిటీ, సభ్యులు అర్చకుల మంత్రోచ్చారణ, వేదమంత్రాలతో ప్రత్యేక పూజల అనంతరం మహర్షి విగ్రహమును ఆవిష్కరించి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తదితర అంశాలపై నినాదాలు చేశారు. స్థానిక వాల్మీకి సంఘం కమిటీ సభ్యులు కార్యక్రమం హాజరైన రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సభ్యులు తదితరులను ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంక్షేమ సేవాసమితి సభ్యులు మాజీ కౌన్సిలర్ పై తోట సిద్ధప్ప, విశ్రాంతి ఆర్మీ



ఉద్యోగి వాల్మీకి జోగప్ప,  బోయపాటి మురళి, అజయ్ టైలర్ రఘు, పై తోట ముత్తప్ప, గొల్లపల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ హామీల అమలులో కూటమి ప్రభుత్వం ఫ్లాప్

### - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి

రాయదుర్గం, మేజర్ న్యూస్: కూటమి నాయకులు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల వల్ల గద్దెనెక్కి , ప్రభుత్వం ఏర్పడిన తరువాత సూపర్ సిక్స్ అమలు చేయడంలో ఫ్లాప్ అయ్యారని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాధ్యతలు తీసుకున్న ఆయన తన నివాసంలో గురువారం తొలిసారిగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో మున్సిపల్ సర్పంచ్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టీడీపీ నాయకులు కేవలం టీడీపీ నాయకుల ఇళ్ళకు మాత్రమే వెళుతున్నారని ఎద్దేవా చేశారు. ఎంతో మందికి అర్హత ఉన్నా ప్రజలకు పథకాలు అందించకుండా కూటమి ప్రభుత్వం సూపర్ ఫ్లాప్ అయిందని ఆరోపించారు. రాయదుర్గం రైతు రక్షణ వేదిక స్థాపించి రైతన్నల కోసం అనేక పోరాటాలు చేస్తున్న తనను అధిష్టానం గుర్తించి కాంగ్రెస్ పార్టీలో గొప్ప అవకాశం ఇచ్చిందన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు నూతనంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బాధ్యతలు చేపట్టిన ప్రతాప్ రెడ్డిని సన్మానించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణంతో పాటు ఐదు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.